స్థాపితము 1925 సం. A 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 39 : : హైదరాబాద్, శుక్రవారం 10-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

భారత జాతీయ విహంగంగా "నెమలి"

ఉదకమండలం సభలో తాత్కాలిక నిర్ణయం

ఉదకమండలం, ఫిబ్రవరి 9

భారతజాతీయ విహంగంగా ప్రస్తుతానికి నెమలిని నిర్ణయిస్తూ ఉదక మండలంలో జరిగిన భారతీయ వన్యజీవన జాలం వ్యవహారాల బోర్డు తీర్మానించింది. ఈ సమావేశాలకు కేంద్రవ్యవసాయమంత్రి డాక్టర్ పి దేశముఖ్ అధ్యక్షత వహించారు. బస్టర్డు, గరుడపక్షి, హంసల పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయట. తుదినిర్ణయం బోర్డు తదుపరి సమావేశములో గైకొనబడుతుంది.

లావోస్‌లో మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు?

వియంటైన్, ఫిబ్రవరి 9

లావోస్‌లో వామపక్ష మంత్రివర్గం కొద్దిరోజుల్లో సమావేశమై పాథెట్ లావ్ వామపక్షీయుల్ని కూడా చేర్చుకొని ఒక మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే అవకాశాన్ని గురించి చర్చిస్తుందని లావోస్ సమాచార మంత్రి చెప్పు ప్రకటించారు. ఈప్రత్యేక మంత్రివర్గ సమావేశానికి లావ్ సావంగ్ వత్తానా అధ్యక్షత వహిస్తాడట ఒకవేళ మిశ్రమప్రభుత్వం ఏర్పాటుకే నిర్ణయం జరిగితే ప్రస్తుత లోనో ప్రభుత్వం రాజీనామా ఇవ్వడం జరిగినట్లేనని కూడా ఆతడన్నాడు.

ఐదు ముఖ్య దినాల్లో రాష్ట్రమంతటా సంపూర్ణ మద్యనిషేధం

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

రేపు శనివారమే ఈ నిర్ణయం ప్రప్రథమంగా అమలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9

రాష్ట్రమంతటా 5 ప్రధాన జాతీయ దినాలందు పూర్తి మద్యనిషేధాన్ని అమలు పరచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ జాతీయ దినాలు- అక్టోబరు 2 (మహాత్మా జయంతి), జనవరి 30 (మహాత్మా వర్ధంతి), జనవరి 26 (రిపబ్లిక్ డే), ఫిబ్రవరి 12 (మహాత్మా అస్థి నిమజ్జన దినం), ఆగస్టు 15 (స్వాతంత్ర్య దినం).

నేడీవిషయాన్ని ఎక్సయిజు మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. నిన్న నే తంతి ద్వారా జిల్లాల కలెక్టర్లందరకూ యీ నిర్ణయాన్ని అమలు పరచవలసిందని ఆదేశాలు అందజేయబడ్డాయని కూడా మంత్రి చెప్పారు.

ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి రాగలదనీ తద్వారా పూర్తి రాష్ట్రంలో ఫిబ్రవరి 12 న మద్యనిషేధం అమలు అవుతుందనీ శ్రీ కొండా లక్ష్మణ్ తెలిపారు.

మరి 50 లక్షల డాలర్లు ఫోర్డు ఫౌండేషన్ గ్రాంట్లు

1961 విరాళాల పెంపు

న్యూయార్కు, ఫిబ్ర 9

ఫోర్డు ఫౌండేషన్ సంస్థ 1961లో వర్ధమాన దేశాలకు తనవంతు చేయదలచిన సహాయం మొత్తాన్ని మరి 50 లక్షల డాలర్లు పెంచింది. కొన్ని పథకాలకు, నిపుణుల అవసరం తీర్చుకొనటానికి, ఆసియా సమీప ప్రాచ్యం, ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాలలో, విద్యాభివృద్ధికు ఈ విరాళాలు ఉపయోగపడతవి.

గత ఆదివారంనాడు ఇక్కడ వెల్లడించిన కొత్త మొత్తములో కల్పుకున్న ఫోర్డు ఫౌండేషన్ 1961లో యిచ్చే విరాళాల మొత్తం 2 కోట్ల డాలర్లు (9,60,00,000 రూపాయలు) అయింది.

ఈ విరాళాలు ఏయే కార్యక్రమాలకులభించేదీకూడా ఫోర్డుధర్మసంస్థ వివరాలు ప్రకటించింది. ఈ విరాళాలు 11 దేశాలకు లభిస్తున్నవి. వీటిలో ఇండియా, పాకిస్తాన్, ఇరాక్, లెబనాన్, కాంగో, నైజీరియా కెన్యా, ఇజ్రాయిల్ ఉన్నవి.

ఇండియాకు లభించే విరాళాలివి: అమెరికన్ ఉక్కు ఫ్యాక్టరీలలో ఇండియన్ ఉక్కు ఇంజనీర్లకు ఆధునిక శిక్షణ ఇప్పించటానికి కాన్పూర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కి 1,81,000 డాలర్లు (8,10,000 రూపాయలు).

ఇండియాలో జాతీయ స్థాయిలో విజ్ఞానశాస్త్ర సామర్థ్యాన్ని అన్వేషించే సంస్థ ఏర్పాటులో సహాయపడటానికి ఒక సలహాదారును రప్పించుకొనటానికి 80,000 డాలర్లు (1,88,000 రూపాయలు).

లావోస్ కాంబోడియాలలో తటస్థ ప్రాంత నిర్మాణం

బ్రిటన్ అంగీకరించ వచ్చునట

లండన్, ఫిబ్రవరి 9

బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఎర్ల్ ఆఫ్ హోం నిన్న యిక్కడ మాట్లాడుతూ కాంబోడియా ప్రిన్స్ నరోదం సిహానౌక్ సూచించినట్లు లావోస్, కాంబోడియాలలో తటస్థ ప్రాంత నిర్మాణమునకు బ్రిటన్ అంగీకరించ వచ్చునని సూచించారు.

రాజ్యాంగం 9వ సవరణపై ఛాలెంజి దరఖాస్తు

పంజాబ్ సర్క్యూట్ కోర్టు త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

తెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు మార్చివేసే రాజ్యాంగపు 9వ సవరణ చట్టము చెల్లనేరదని పెట్టుకొన్న దరఖాస్తును పంజాబ్ సర్క్యూట్ కోర్టుడివిజన్ తెంచి నేడుత్రోసివేసింది.

ఈదరఖాస్తును త్రోసివేస్తూ డివిజన్ తెంచి దరఖాస్తుదారు శ్రీ మిమన కుమారమిశ్రా (పశ్చిమ బెంగాల్ నివాసి) సుప్రీంకోర్టుకు అపీల్ చేసుకోవచ్చునన్నారు.

రష్యామంత్రివర్గ ప్రథమ ఉపాధ్యక్షుని భారత పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

సోవియట్ రష్యా మంత్రిమండలి ప్రథమ ఉపాధ్యక్షుడు అలెక్సికోసిగిన్ భారత ప్రభుత్వ ఆహ్వానాన్ని అంగీకరించినట్లు తెలిసింది. ఈనెల రెండో భాగములో ఆయన ఇండియాకు రాగలరట.

మరిపెడ ప్రాంతంలో వడగండ్ల వాన

50 వేల వరకూ నష్టం సంభవించినట్లు వార్త: ముగ్గురి మరణం కూడా

(మా. వి.)

మానుకోట, ఫిబ్రవరి 9

ఈ నెల 8 వ తేదీ సాయంత్రము, మరిపెడ, గుండెపూడేపూడి అబ్బయ్యపాలెం ప్రాంతాలలో అకస్మాత్తుగా సంభవించిన వడగండ్ల వాన ఫలితముగా విశేషమయిన నష్టానికి ఆ గ్రామాలు గురి అయినాయని అబ్బయ్యపాలెము పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. సురేందర్ రెడ్డి యిక్కడ మా ప్రతినిధికి వెల్లడించారు.

మరిపెడ మానుకోటకు 20 మైళ్ళ దూరంలో ఉన్న గ్రామం ఈప్రమాదం దృష్ట్యా అక్కడప్రభుత్వం, వ్యక్తులకు చెందిన ఆస్తులకు కలిగిన నష్టము 50 వేలని మిరప, పొగాకు, పంటలు దెబ్బతినిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. 2 వందల చెట్లు నడిపోయాయని వానిలో 60 మామిడిచెట్లు అని, పేర్కొంటూ మిగిలినవాటిలో పెద్ద నారింజ చెట్లు కూడ వున్నాయని శ్రీ రెడ్డి వివరించారు. ముగ్గురు పెద్దలు, ఒక పసిపిల్ల గాలి వాటిడివల్ల గాయపడ్డారని ఒక్క ఎద్దుబండి గాలిలో తేలిపోయిందని దానికి కట్టబడ్డ ఎద్దులో ఒకటి దూరంగా చచ్చిపడి వున్నదని ఆయన తెలిపారు.

మరిపెడ గ్రామములోని అబ్బయ్యపాలెం పంచాయతీ సమితికి చెందిన గిడ్డంగిపై కప్పుగా వేసిన జీఐ రేకు గాలి ఒత్తిడికిపైకి లేచిపోవటముతో దానిలో క్రింద నిల్వచేసిన రసాయనిక ఎరువుల బస్తాలు వగైరాలమీద పైనుంచి ధూళిపడటముచేత నిలువచేసిన సరుకు పనికి రాని స్థితిలో కొచ్చిందని పంచాయతీ అధ్యక్షులు చెప్పారు. మా స్వంతానికి చెందిన మిరప పంటకూడ నాశనమైందని అన్నారు. పూరిపాకలు గాలికి కొట్టుకు పోవడం వల్ల అక్కడ కాపురాలుండే 2 వందలు హరిజన కుటుంబాలు పూర్తిగా నిరాధారులైనారని ఆయనచెప్పారు.

పారిశ్రామిక ప్రదర్శనం బహుమతిప్రదానోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనను యేర్పాటు చేస్తున్న సంస్థకు స్థానిక ఎగ్జిబిషన్ స్థలాన్ని యిచ్చివేసే విషయమై రాష్ట్రప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి రాగలదని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న వెల్లడించారు.

ఈ విషయంలో మంత్రివర్గ ఉపసంఘం పరిశీలనలుజరుపుతోందనిత్వరలో తన సిఫార్సులను అందచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఇక్కడ ప్రతి సంవత్సరము ఎగ్జిబిషన్ యేర్పాటు చేయటం ఒక ఆచారంగా వస్తున్నందున ఆ కార్యక్రమాన్ని నిర్వహించే సంస్థ తనకు వాడుకొనుటకు యీస్థలం యివ్వవలసిందనివిడువకుండా అభ్యర్థిస్తూనే వున్నది. ఇక్కడ ప్రభుత్వం నిర్మించాలనుకున్న సచివాలయ భవనాల నిర్మాణం విరమించుకోవటం జరిగిందని, ముఖ్యమంత్రి ఎగ్జిబిషన్ ఆవరణలో నిన్న సాయంత్రం జరిగిన ఒహుమతి ప్రదానసభలో చేసిన ఉపన్యాసములో పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌లయొక్క ఉద్దేశ్యాలను, ఆశయాలను పూర్తిగా అర్థం చేసుకొనుటకు ప్రజలు వీటి విలువను గమనించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ప్రారంభంలో సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ భగవాన్‌సింగ్ ఎగ్జిబిషన్ సంస్థ నివేదిక అందచేశారు.

ది హైదరాబాద్ వూల్ ఇండస్ట్రియల్ సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

హైదరాబాద్.

తయారుచేయువారు:

వూల్ హ్యాండ్‌లూమ్ వస్త్రములు- కూలీ కంబళ్ళు, సన్ననాణ్యము కంబళ్ళు, బరువైన దుప్పట్లు మరియు జోరాలు

వివరములకొరకు దయచేసి సంప్రతించండి:

హెడ్డాఫీసు.

8-4-248 శాంతిగూడా, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

లేక మాడిపోలను సందర్శించండి:

సుల్తాన్ బజారు: హైదరాబాద్; చిక్కడపల్లి, హైదరాబాద్. దేవరకొండ, నల్లగొండ జిల్లా; రేస్‌కోర్స్‌రోడ్, ఊటక్‌మండ్ (నీలగిరి) మార్కెట్ రోడ్, పొల్లాచి (కోయంబత్తూరు) గొంగడిబజార్, పండర్‌పూర్, (షోలాపూర్ జిల్లా)

జ్ఞాపకముంచుకోండి:

అన్ని చిల్లర అమ్మకములమీద 19 శాతి రిబేటును మేము అనుమతించెదము.

లక్షలకొలది వున్న మా వూల్ నేతపనివారు మరియు వారి సంస్థలు ఎల్లప్పుడు మీ సేవకై సిద్ధముగా ఉన్నారు.

చవుకలో నేత్రవైద్యసౌకర్యాలు

గవర్నరు శ్రీసచార్ ఉద్బోధ: పారిశ్రామికరంగంలో నేత్ర వైద్యం విస్తరిల్లాలని డా॥ దుఖన్‌రాం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

కంటి వైద్యాన్ని చవుకలో సాధించగలిగే పద్ధతులను అనుసరించగలిగితే సమాజానికి నేత్ర వైద్యులు ఇతోధికముగా ఎంతో సేవ చేయగలుగుతారని నేడు గవర్నర్ శ్రీ భీమసేనసచార్ అన్నారు.

ఈవేళ అఖిలభారత నేత్ర వైద్యుల మహాసభకు జూబ్లిహాల్లో ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ సచార్ ప్రజల్ని దృష్టి శక్తిని బలహీనపరిచే అంశాలను వర్జించేందుకు తగు ప్రచారము జరుపవలసిన్నారు. సినిమాలకు ఎక్కువగా వెళ్ళడం, కల్తీ చేయబడిన ఆహార పదార్థాలు తినడం యిటీవలగా అంధత్వానికి దారి తీస్తున్నాయని శ్రీ సచార్ పేర్కొన్నారు.

పాట్నా యూనివర్సిటీ మాజీ ఉపాధ్యక్షుడు డా॥ దుఖన్‌రాం ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

ప్రజావసరాలను తీర్చడానికిగాను ప్రభుత్వం నేత్ర వైద్యులను అధికసంఖ్యలో తయారు చేస్తున్నదనీ అయినా ప్రజలకు చవుకలో నేత్ర వైద్యానికి వీలయ్యే మందులను నిపుణులు కనిపెట్టి డాక్టర్ల అవసరంలేకుండానే వాటిని వాడుకోగలిగేట్లుగా గ్రామాల్లో ప్రచారంలోకి తేవాలనీ పూర్వం ఇటువంటి దేశీయ మూలికలు ఇండుకలో ఉండేవనీ శ్రీ సచార్ తన ప్రారంభోపన్యాసంలో అన్నారు.

ప్రతి రాష్ట్రంలోను నేత్ర బ్యాంకులను ఏర్పాటు చేయడానికి ఆదుపుగా శాసనం చేయబడాలని తన అధ్యక్షోపన్యాసంలో డా॥ దుఖన్‌రాం కోరారు. ప్రతి పరిశ్రమలోను పని చేసేవారికి వారివారి సమస్యలను బట్టి అవసరమయ్యే నేత్ర రక్షణోపకరణాలను శరయారు చేసేందుకు నేత్ర వైద్యులు పారిశ్రామిక నిపుణులతో కూడిన కమిటీని వేయాలనీ ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో నేత్రవైద్య సౌకర్యాలు అంతగా లేవనీ డా॥ దుఖన్‌రాం అన్నారు.

సాధారణ డాక్టర్లు కూడా నేత్ర వైద్యంచేస్తూ చిన్నచిన్న కేసుల్ని నయం చేయడానికి వీలుగా నేత్రవైద్యంలో రిఫ్రెషర్ కోర్సుల్ని నిర్వహించాలని కూడా డా. దుఖన్‌రామ్ సూచించారు.

ఇండియాలో 25 లక్షల మంది అంధులున్నారు. దాదాపు 50 లక్షల మందికి దృష్టిదోషం ఉంది ఈజిప్టు మినహాయిస్తే యీ నేత్ర వాధ్యుల సంఖ్యలో ఇండియాదే ప్రథమస్థానమనిపిస్తుంది. దేశ పారిశ్రామికీకరణ కృషితోపాటు యీ అంధత్వ సమస్య కూడా పెరుగవచ్చు అని డా॥ దుఖన్ రాం హెచ్చరించారు.

రాష్ట్ర వైద్య సర్వీసుల డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు నివేదిక సమర్పించారు. డా॥ పి. రామచంద్రర్ స్వాగతోపన్యాస మిచ్చారు. డా॥ డి శివారెడ్డి ధన్యవాదాలర్పించారు.

రష్యన్ స్పుత్నిక్ పగిలిపోయిందా?

శాంటియాగో కాలిఫోర్నియా, ఫిబ్ర 9

సోవియట్ రష్యా విడుదల చేసిన 7 వ స్పుత్నిక్ అనేక ముక్కలుగా పగిలిపోయిందనీ, ఆ ముక్కలిప్పుడు గాలిలో తేలియాడుతూ దిగుతున్నాయనీ ఉత్తర అమెరికా వైమానిక రక్షణ విభాగం కమాండర్ సర్ ఫోర్స్ జనరల్ లారెన్స్‌క్యూటర్ గత రాత్రి చెప్పాడు. ఆయన ఆధీనంలోని అంతరిక్ష పరిశోధన కేంద్రాల వారు పగిలిపోయిన స్పుత్నిక్ భాగాలను కూడా కనుగొన్నారట.

మధ్యప్రదేశ్ ఇతర కేంద్రాల్లోకూడ జబల్పూర్ కలహాల వ్యాప్తి?

అనేక జిల్లాకేంద్రాల్లో హింసాచర్యలు: గట్టిజాగ్రత్తలు గైకొనాలని ముఖ్యమంత్రి హుకుం

భోపాల్, ఫిబ్రవరి 9

జబల్పూరులో ఫిబ్రవరి 4 న ప్రారంభమై తర్వాత తిరిగి 7 వ తేదీన ప్రజ్వరిల్లిన మతకలహాల వాతావరణం మధ్యప్రదేశ్‌లోని సాగోర్, నర్సింగపూర్, దామో, కాట్నీ అను మరికొన్ని ప్రాంతాలకు కూడా వ్యాపించినదనీ, ఆ ప్రదేశాల్లోకూడా హింసాచర్యలు జరుపబడ్డాయనీ నేడు తెలియవచ్చింది.

జబల్పూరుకు 125 మైళ్ళదూరాన ఉన్న సాగోర్ అను జిల్లా కేంద్రంలో శాంతి భద్రతల రక్షణకై సైనికులు పిలవబడ్డారు. నగరంలో లూటీలు, గృహదహనాలు, దౌర్జన్యాలూ జరిగాయట. మరో జిల్లా కేంద్రం నరసింగపూర్ లో కలహాలు ప్రారంభమై ఇద్దరు చనిపోయినట్లు తెలిసింది. కాట్నీ అనుచోట రెండు దుకాణాలు దగ్ధపరుపబడ్డాయి.

జబల్పూరు కలహాలపై రాష్ట్ర హిందూ మహాసభ నియమించిన 3 గురు సభ్యుల కమిటీ విచారణజరిపి నేడొక నివేదిక ప్రకటించింది. గూఢచారులు, పాకిస్తానీ ఏజంట్లు ప్రోత్సాహ ప్రోద్బలాలతో ఫిబ్రవరిలో 7 సంఘటనలు జరిగాయంటూ రాష్ట్రప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోనందుకు విమర్శించబడింది.

జబల్పూర్‌లో కర్ఫ్యూ

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్ నాథ్ కట్జూ యీవేళ విమానములో భోపాల్ నుండి బయలుదేరి జబల్పూరు చేరారు. ఆయన అక్కడ కల్లోలిత ప్రాంతాల్లో పర్యటించారు. రాష్ట్రస్పీకర్, రిపబ్లిక్ మంత్రి, పోలీసు ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు. నగరములో శాంతి భద్రతల స్థాపనకు అన్ని విధాలా తోడ్పడాల్సిందిగా డా॥ కట్జూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎక్కడ ఎట్టి కలహ వాతావరణం కనిపించినా జాగ్రతాచర్యలు గైకొని గట్టిగా వ్యవహరించాల్సిందిగా డాక్టర్ కట్జూ నేడు జిల్లా అధికారులందరూ ఒక సర్క్యులర్ జారీచేశారు.

జబల్పూరు అల్లర్లలో మొత్తం 17 మంది మృతి

40 మంది గాయపడినట్లు

జబల్పూరు, ఫిబ్ర 9

జబల్పూరు మత కలహాల తీవ్రత రెండవసారి నగరంలో కల్లోలాల్ని కలిగించిన సందర్భంగా జరిగిన సంఘటనలవల్ల మొత్తం 17 మంది చనిపోయినట్లు యీవేళ నగరపోలీసు కమీషనర్ శ్రీ సి.ఎల్. గుప్త విలేఖరులకు తెలిపారు.

గాయాలతో ఆస్పత్రిలో చేర్చబడిన వారి సంఖ్య 40 వరకూ ఉన్నట్లు ఆయన చెప్పారాయన.

ఫిబ్రవరి 7 వ తేదీ రాత్రి జరిగిన పోలీసుకాల్పులలో చనిపోయినవారు 6 గురు, గాయపడినవారు 9 మంది అనికూడా ఆయన చెప్పారాయన. ఈ కాల్పులపై మేజిస్టేట్ విచారణ జరిపించబడుతుందని ఆయన అన్నారు.

గత రెండు రోజులుగా నగరంలో లూటీలు గృహదహనాలు ముమ్మరముగా సాగినట్లాయన చెప్పారు. జబల్పూరులో కర్ఫ్యూ విజయవంతంగా అమలు జరుగుతున్నదన్నారు. 8 మైళ్ళ దూరంలో ఉన్న పాటన్ అను గ్రామంలో కొద్దిగాటి సంఘటన జరిగిందనీ అది మినహా జబల్పూరు కల్లోలాల వ్యాప్తి ఏమీ లేదనీ కూడా శ్రీ గుప్త ప్రకటించారు.

పరిపాలనా వ్యవహారాల్లో కార్పొరేటర్ల జోక్యం

తన విజ్ఞప్తి నిర్లక్ష్య పరుపబడుతున్నదని మేయర్ శ్రీ దుసాజ్

హైదరాబాదు, ఫిబ్రవరి 9

మున్సిపల్ కార్పొరేటర్లు పరిపాలనా వ్యవహారాల్లో జోక్యంకలిగించుకోవద్దని ఎంతచెప్పినా లక్ష్యపెట్టడం లేదని నేడు విలేఖరుల గోష్ఠిలో హైదరాబాదు మేయర్ శ్రీ వేద ప్రకాశ్‌దుసాజ్ తెలిపారు. మేయర్‌గా ఎన్నికైన నిమ్మట తన మొదటి ప్రసంగంలోనే యీ విజ్ఞప్తిచేసి తర్వాత ఎంత చెప్పినా కూడా కార్పొరేటర్లు తమ పద్ధతి మార్చుకోలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక దృక్పథమే తక్కువ

మంత్రి శ్రీ లక్ష్మణ్ అభిప్రాయం: ప్రభుత్వ సహాయపు చట్టం సవరించాలని యోచన

హైదరాబాదు, ఫిబ్ర 9

ప్రయివేటుపరిశ్రమల పెట్టుబడిదారులకు ఎక్కువప్రయోజనకరంగా ఉంటూ ఇచ్చిన ఆర్థిక సహాయపు వినియోగంపట్ల తగు తనఖీ ఏర్పాటు వుండేట్లుగా పరిశ్రమల ప్రభుత్వ సహాయ కల్పనకు చెందిన చట్టాన్ని సవరించేందుకు రాష్ట్రం యోచిస్తున్నదని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్వర్యాన ఉత్తరాదిలో పారిశ్రామికాధ్యయన పర్యటన ముగించుకొని తిరిగివచ్చిన జట్టు వారు ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ శ్రీ కొండా లక్ష్మణ్ రాష్ట్రంలోని పారిశ్రామిక రంగంలో లక్షణాలు చూస్తుంటే ప్రజల్లో పారిశ్రామికదృక్పథం లేదని పిస్తున్నదన్నారు. కావాలంటే ఉపమానాలనిస్తారు. లేదా వ్యాపారము చేస్తారు. అంతేకాని ధనాన్ని పరిశ్రమలకు వినియోగించడ లేదు అనలు యీ పారిశ్రామిక దృక్పథమే అలవడితే పరిస్థితి సౌకర్యాలు, ముడిసరుకులు సమస్యకానేకాదు శ్రీ లక్ష్మణ్ అన్నారు.

రాష్ట్ర పారిశ్రామికీకరణ లక్ష్యం దృష్ట్యా రాష్ట్రంలోని పరిశ్రమల వారికి ఇతర ప్రాంతాల్లో పరిశ్రమల వ్యవహారాలను తెలుసుకొని ప్రోత్సాహకరంగా ముందంజ వేసేందుకు అనుగుణముగా యీ పారిశ్రామికాధ్యయన యాత్రలో ఏర్పాటైనదని మంత్రి చెప్పారు. ఈ యాత్ర మొట్టమొదట దక్షిణాదికి గత మే-జూన్ లలో జరిగింది. ఈ రెండోజట్టు వాణిజ్య పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బి. ముత్యాలరావు నాయకత్వాన రెండు వారాలపాటు ఆగ్రా, ఢిల్లీదాకా, ఢిల్లీ, అమృత్‌సర్, పావులా, జలంధర్, లూడియానా, అంబాలాలో పర్యటించి యీ ఉదయమే నగరానికి వచ్చింది. మూడోజట్టు మార్చి ఆఖరుకు యాత్ర ప్రారంభించ గలదు ఈ పారిశ్రామిక యాత్రకై బడ్జెట్‌లో 25 వేలు కేటాయించ బడ్డాయి.

రైల్వేప్రణాళికల్లో దక్షిణాదిపై శీతకన్ను

రానున్నబడ్జెటులో యీ ఆరోపణ తొలగించబడనున్నట్లు ఉపమంత్రి వెల్లడి

విజయవాడ, ఫిబ్ర 9

కృతీయ ప్రణాళికాంతానికి దేశములో ఏటా 245 మిలియన్ టన్నుల సరుకు రవాణాను రైల్వేలు నిర్వహించాల్సి ఉన్నందున రైల్వేవారి బాధ్యతలు మిక్కుటమవుతున్నాయని రైల్వేల ఉపమంత్రి శ్రీ పానవాక్‌ఖాన్ నిన్నటికక్కడ వెల్లడించారు

ద్వితీయ ప్రణాళిక ప్రారంభంలో సరుకుల రవాణా ఏటా 114 మిలియన్ టన్నులుండేది, ఇప్పుడది 154 మిలియన్ టన్నుల వరకూ పెరిగింది. ఈ సంవత్సరాంతానికి మరికొంత పెరుగుదల సాధ్యంకావచ్చునని శ్రీ పానవాక్ అన్నారు.

దక్షిణ రైల్వే సిబ్బంది సంఘం నాలుగవ వార్షిక సమావేశానికి శ్రీ పానవాక్‌ఖాన్ ప్రారంభోత్సవం జరుపుతూ రైల్వే అభివృద్ధి ప్రణాళికలు దక్షిణ భారతంపట్ల అంతగా లేవనీ ఉత్తర భారతంలోనే అవి కేంద్రీకృతమౌతున్నాయన్న విమర్శను పస్తావించారు. వచ్చేవారం రైల్వే మంత్రి బడ్జెట్ ప్రసంగంలో కొన్ని ఆశ్చర్యకర ప్రధాన ప్రకటనలు జరుగగలవనీ ప్రాంతీయావసరాలు కూడా దృష్టిలో ఉంచుకో బడుతాయనీ పానవాక్ అన్నారు.

రెండో ప్రణాళికలో ప్రయాణీకుల సంఖ్య 16 శాతం అభివృద్ధిచెందుతుందని లెక్క వేసుకుంటే నిజానికి 25 శాతం పెరిగిందన్నారు.

రైల్వేశాఖ చాల విస్తృతమైనదికాబట్టి పేకమిషన్ సిఫార్సులఅమల్లో కొంత ఆలస్యం జరుగవలసి వస్తున్నదని రైల్వేల ఉపమంత్రి తెలిపారు.

టికెట్లులేకుండా ప్రయాణాలు చేసే వారినీ నడుస్తున్న రైళ్ళనుండి జరిగే దొంగతనాల్ని ప్రతి రైల్వే ఉద్యోగీ నిరోధించాలని ఆయన కోరారు.

విజయవాడ ప్రధాన్యాన్ని పేర్కొంటూ పానవాక్‌ఖాన్ ఒకప్పుడు 850 వ్యాగన్లు మాత్రమే విజయవాడ నుండి వెళ్ళుతుండేవనీ ఇప్పుడా సంఖ్య దినానికి 5789 పెరిగిందనీ ప్రస్తావించారు దక్షిణ రైల్వే కార్మికులు సమైక్యంగా నిలిచి యీ మధ్య జరిగిన సమ్మెలో ఎక్కువ పాల్గొన నందుకు ఆయన అభినందించారు.

మూడో ప్రణాళికకు ఆర్థిక సహాయం

ఆర్థిక వ్యవహారాల కమిషనర్ శ్రీ బి. కె. నెహ్రూ వివరణ

వాషింగ్‌టన్, ఫిబ్ర 9

మూడో ప్రణాళిక నిమిత్తంభారత దేశానికి త్వరగా ఆర్థిక సహాయం అందకుంటే అన్ని అభివృద్ధి కార్యక్రమాలనూ ఆపివేసుకోవలసివస్తుందని ఆర్థిక వ్యవహారాల భారత కమిషనర్ శ్రీ బి. కె. నెహ్రూ నిన్న యిక్కడ తెలిపారు.

భారతీయార్థిక వ్యవహారాలపై అమెరికా స్టేట్ శాఖ అండర్ సెక్రటరీతో శ్రీ బి. కె. నెహ్రూ 48 నిమిషాలు నిన్న మాట్లాడారు.

ఈ చర్చలలో ఏమీ ప్రత్యేక నిర్ణయాలు రాలేదని కూడా శ్రీ బి. కె. నెహ్రూ అన్నారు.

విధానసభలో వాయిదా తీర్మానాల త్రోసివేత

డిప్యూటీ స్పీకర్ త్రోసివేత; మధ్యప్రదేశ్ విధానసభలో ఈవేళ

(వివరణ పేజి చూడుడు)

దర్శించండి!

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

నేడే ప్రదర్శనపు

ఆఖరి రోజు

నదీలోయ ప్రాంతాల్లో భూసార రక్షణ

మూడో ప్రణాళికలో 11 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

తృతీయ ప్రణాళికా కాలములో నదీలోయ ప్రాంతాల ఆరగాణి ప్రాంతాలలో భూసార సంరక్షణ కృషిలో రాష్ట్రాలకు తోడ్పడే నిమిత్తము ఒక సహాయ కార్యక్రమాన్ని గురించి కేంద్ర ప్రభుత్వము పరిశీలన జరుపుతోంది.

తృతీయ ప్రణాళికలో యీకార్యక్రమానికి రు. 11 కోట్లు కేటాయించాలని తలపెట్టారు ప్రధాన నదీలోయ ప్రాంతాలకు యీమొత్తము తగు విధముగా పంపకము చేయబడుతుంది. అనేక కారణాలవల్ల ద్వితీయ ప్రణాళికా కాలములో ప్రధాన నదీలోయ ప్రాంతాల ఆరగాణి ప్రాంతాలలో భూసార సంరక్షణ కార్యక్రమము నిర్దిష్ట లక్ష్యాన్ని అందుకోలేకపోయింది.

వివిధ రాష్ట్రాలలో భూసార సంరక్షణ కార్యక్రమ ప్రగతిని సమీక్షించగలందులకై కేంద్రజరిగేషను విద్యుత్తు మంత్రిత్వశాఖ శాలూకు కేంద్ర జల విద్యుత్తు కమిషనులో ఒకపూర్తికాలి: ఆఫీసును నియమించగలరని తెలుస్తున్నది.

అధ్యాపక్ మందిర్ శంకుస్థాపన

భువనగిరిలో

శ్రీ వి. పి. రాఘవాచారిచే

భువనగిరి, ఫిబ్రవరి 9

ప్రభుత్వ ఉపాధ్యాయుల రాష్ట్ర సంఘ సమావేశాల సందర్భములో ఈ నెల 5న విధాన మండలి సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచారి ఇక్కడ అధ్యాపక్ మందిర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ మందిర్‌కు శ్రీ గొంకెన అంజయ్య (భువనగిరి) 55 చ. గజ స్థలము విరాళముగా యిచ్చారు.

ఈకార్యక్రమానికి ముందు రాష్ట్ర ఉపాధ్యాయ ప్రముఖులను రైల్వే స్టేషన్‌నుంచి శంకుస్థాపన సందర్భములో జరిగిన సభా ప్రాంగణానికి ఊరేగింపులో తీసుకు వెళ్ళారు. సభకు యూనియను పాత అధ్యక్షులు శ్రీ జి. ముత్తారెడ్డి అధ్యక్షత వహించారు.

తెవుడు. మూగా పిల్లల విద్యా సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ షెరియార్ జోక్ జి. వివేకవర్ధని ఉన్నత విద్యా సంస్థ వైస్ ప్రిన్సిపాల్, నేషనల్ అవార్డులు పొందినవారు) శ్రీ ఏ. శ్రీ రాములు (ఎన్. జి. ఓ. ల సంఘము) గార్లకు సన్మానము జరిగింది.

సమితి టీచర్ల యూనియన్ తరపున పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ వెంకటపాపిరెడ్డి అతిథులకు స్వాగతము చెప్పారు. తర్వాత ఆయన శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, కె. వి. నారాయణరెడ్డి, (విధాన పరిషత్ సభ్యులు) జగన్నాథరావు ప్రభృతులకు స్వాగత పత్రాలు సమర్పించారు.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పులినిచంపితే బంగారు పతకం

షికార్ క్లబ్ ప్రకటన

హైద్రాబాదు, ఫిబ్ర 9

పహాడీషరీఫ్ శాలూకా పట్టారము గ్రామ పరిసరాలలోని ప్రజలను భయభ్రాంతులను చేసే పెద్దపులిని హతమార్చిన వారికి రాష్ట్ర షికార్ క్లబ్ బంగారు పతకాన్ని బహూకరించ తలచినట్లు ఒక ప్రకటన చేసింది. ప్రభుత్వం కూడ నరమాంస భక్షణకలవాటు పడ్డ యీ క్రూరమృగాన్ని చంపివారికి బహుమతియిస్తానని ఒక ప్రకటన చేసినట్లు భావించబడుచున్నది షికార్ క్లబ్ విడుదలచేసిన ప్రకటనలో దీనిని వేటాడదలచినవారికి అన్ని సదుపాయాలు కలుగచేయుటకు సంసిద్ధమై వున్నట్లు పేర్కొనబడింది.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించడానికి ఇచ్చును. ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కులీద్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

శాలివాహన సం॥ మాఘ బ॥ నవమి
ఉ. 8-21 దశమి తె. 6-11
అనూరాధ ఉ. 9-46 ప.వ. 3-1
మొదలు 4-31 వరకు
తుంగభద్రా నదీ పుష్కరము
(శాలివాహన శకము 21-11-1882)
10-2-1961 శుక్రవారము

"క్రతువు లొనరించు భూసుర తతికిఁ గ్రియా శేష యోగ దానాదులు దుర్గతిఁ గొనఁ తవడిన ధరణీపతి నెఱపఁగ పలయు వానిఁ బరికించి తగన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 10
శుక్రవారము

కేంద్ర మంత్రుల ఉపన్యాసాలు

మన దేశములో ఇంగ్లీషు భాషకు ఉండవలసిన స్థానమును గూర్చి కేంద్ర మంత్రివర్గీయులు యిద్దరు యీ వారము రెండు ప్రసంగాలు గావించి యున్నారు. ఈసమస్య పైన దేశములో వ్యాపించి యున్న అభిప్రాయ భేదాలు అందరికీ తెలిసియేయున్నవి. విద్యావేత్తలు, విశ్వవిద్యాలయాలు, విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమిషన్ మరియు దాని ఉపసంఘాలు యీసమస్య మీద ప్రకటించిన అభిప్రాయాలు పత్రికా పాఠకులందరికీ సుపరిచితమే. అందుచేత యీ సమస్యను గూర్చి బాధ్యతగలవారు అభిప్రాయాలను వెల్లడిచేయునప్పుడు మన ప్రయోజనాలను, వాస్తవిక పరిస్థితులను గమనించుట మిక్కిలి ఆవశ్యకమని చెప్పవలసి యున్నది.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి శాంతినికేతనములో ప్రసంగించుచు, మన విద్యావ్యవస్థలో ఇంగ్లీషు బోధనాభాషగా నుండరాదని తీవ్రముగా ప్రసంగించి యున్నారు. సరిగా ఇదే సమయములో కేంద్ర హోంశాఖలో మంత్రిగా నున్న శ్రీ దాతార్ గారు హైద్రాబాదులో ప్రసంగించుచు, ఇంగ్లీషు భాషా బోధనను అభివృద్ధి జేయుటకు కేంద్రప్రభుత్వము తగు చర్యలను తీసికొనుచున్నదని తెలిపినారు. ఇందుకు నిదర్శనముగా వివిధ ప్రాంతాలలో స్థాపితమగుచున్న ఇంగ్లీషు సంస్థలను పేర్కొనవచ్చును. డాక్టర్ శ్రీమాలిగారి ప్రసంగము చదివినప్పుడు, వారు ఉద్దేకపూరితులై మాట్లాడినట్లు పెల్లడియగుచున్నది ఇంగ్లీషు భాషను మనము బోధనా భాషగా కొనసాగించుట నిజానికి జాతీయసమైక్యతకు నిదర్శనమని డాక్టర్ శ్రీమాలి గారు ఉద్ఘాటించి, ఇంగ్లీషుభాష విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనా భాషగా నుండవలెనను అభిప్రాయమును తీవ్రముగా గర్హించి యున్నారు. అంతేకాదు, యీ సందర్భమున ప్రభుత్వ అధికార భాషగా మరికొంత కాలము ఇంగ్లీషును ప్రత్యామ్నాయ భాషగా అంగీకరించవలెనను ప్రతిపాదనను గూడ డాక్టర్ శ్రీమాలి గారు తీవ్రముగా ఖండించియున్నారు.

కేంద్ర విద్యామంత్రిగానున్న వారు యింతకన్నను యెక్కువ వాస్తవిక దృక్పథముతో మాట్లాడియుండవలసినది. పరిపాలనలో ఇంగ్లీషు భాషకు ఉండవలసిన స్థానమును గూర్చి పార్లమెంటులో భారతప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఒక ప్రకటన గావించుచు హిందీ మాతృభాష కాని ప్రాంతీయులు యెంతకాలము ఇంగ్లీషు అధికారభాషగా నుండవలెనికోరుదురో, అంతకాలము ఆ భాషను నిలిపియుంచు కొనవలసి యుండునని ఉద్ఘాటించినారు. రాష్ట్రపతి గూడ ప్రధాన మంత్రి ప్రకటనను బలపరిచినారు. అందుచేత యీసందర్భములో హిందీ మాతృభాషగాని ప్రజల సౌకర్యాలను, యిబ్బందులను దృష్టిలో నుంచుకొనవలసి యుండును. ఈ విషయమును డాక్టర్ శ్రీమాలి గారు విస్మరించినట్లు తోచుచున్నది విశ్వ విద్యాలయాల బోధనా భాషను గూర్చి వారు వ్యాఖ్యానించిన సందర్భమున మన ప్రాంతీయభాషలలో పాఠ్యపుస్తకాలు సిద్ధముచేయు సమస్యలను గూర్చి ప్రస్తావించలేదు. ఈ మధ్య విశ్వ విద్యాలయాల గ్రాంట్సు కమిషన్ ప్రభావం యీ విషయమై కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు గావించబడినవి. ఆ సూచనలను గూడ డాక్టర్ శ్రీమాలి గారు విస్మరించినట్లు తోచుచున్నది.

ఉద్రేకముతో ఇంగ్లీషుభాష మీద దుమ్మెత్తి పోయుట వలన ప్రయోజనము లేదు. ఇంగ్లీషు భాష మరికొంతకాలము ఉండవలెనని చెప్పినంత మాత్రాన దానిని బానిస మనస్తత్వముగా వర్ణించుటవలన సమస్యలు పరిష్కారము కాజాలవు. ఈనాడు ఇంగ్లీషు భాష ఇంగ్లాండు కు మాత్రమే పరిమితమై యుండలేదు. ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా, న్యూజిలాండ్, అమెరికా సంయుక్తరాష్ట్రాలు మొదలైన దేశాలలో ఇంగ్లీషుభాషను ఉపయోగించుట జరుగుచున్నది. రష్యా, జపాన్, చైనా మొదలైన దేశాలలో ఇంగ్లీషు భాషకు సముచిత స్థానము యీయబడుచున్నది. మన దేశములో విశ్వవిద్యాలయాల బోధనా భాషను గూర్చి నిర్ణయాలుచేయునప్పుడు అఖిల భారత స్థాయిలో ఆలోచించవలసి యుండును. అంతేకాదు, ఆధునిక విజ్ఞానము యొక్క ప్రగతిని దృష్టిలోనుంచుకొని మన అవసరాలను, ప్రయోజనాలను గమనించి, యీ విషయములో నిర్ణయాలు తీసికొనవలసి యుండును. ఒకరి మనస్తత్వమును మరొకరు బానిస మనస్తత్వముగా వర్ణించి, వ్యాఖ్యానాలు చేయుట వలన యే సమస్యలు గూడ పరిష్కారము కాజాలవు. రాజకీయ నాయకులు, బహిరంగ సభలలో విద్యా సమస్యలను గూర్చి ఉద్దేకముతో అభిప్రాయ ప్రకటన గావించుటకన్న యీ విషయమై తుది నిర్ణయాలనుచేయుబాధ్యత విశ్వవిద్యాలయ ప్రతినిధులకు, విద్యావేత్తలకు వదలి వేయుట సమంజసముగా నుండగలదు. సమస్త పంచ విజ్ఞానానికి రాజమార్గముగా నున్న భాషను వదలిపెట్టి, అందువలన కలుగు ఉపయోగాలను విడిచి పెట్టుట యెంతమాత్రము వివేకవంతమైన కార్యము కాదని చెప్పవచ్చును.

దేశవ్యాప్తంగా జనాభా లెక్కలు-నేడే మొదలు

[శ్రీ అశోక్ మైత్రా,]

(భారత జనాభా లెక్కల కమిషనరు)

భారతదేశంలో జనాభా లెక్కల సేకరణ నేడు అంటే 1961 వ సంవత్సరం ఫిబ్రవరి 10 వ తేదీన ఆరంభము అవుతోంది. 1872 లో ఓంప్రథమముగా యీ దేశంలో జనాభా లెక్కలు సేకరించారు.

ఇప్పటికప్పుడే మీ ఇంటికీ, కుటుంబానికీ ఏదో ఒక అంకె ఏర్పడి వుండాలి. దీని ప్రకారమే మీ ఇల్లూ, కుటుంబమూ గురించిన ఇతర వివరాలు సేకరిస్తారు.

ఫిబ్రవరి 10—23 తేదీల లోగా ఎప్పుడో ఒకప్పుడు జనాభా లెక్కల సేకరణ కర్త మీ ఇంటికివచ్చి యీ వివరాలన్నీ సేకరిస్తారు. మళ్ళీ వచ్చే నెల మార్చి 1—5 తేదీలమధ్య ఇంకొకసారి మీ ఇంటికి వస్తారు. ఎందుకంటే యీలోగా మీ ఇంటిలో జనన మరణాలకిగానీ, మరే విషయానికిగానీ సంబంధించిన సంఘటనలు జరిగితే ఆ రీత్యా భోగట్టా సేకరించేందుకూ—మీఇంటికి ఎవరైనా అతిథులు, అభ్యాగతులు వచ్చినట్లయితే వారి వివరాలు కూడా జనాభా లెక్కలలో చేర్చేటందుకు. అంటే యీ 1961 సంవత్సరపు జనాభా లెక్కలు యీదేశంలో యీ సంవత్సరం మార్చి 1వ తేదీన ప్రతి ఇంటా, ప్రతికుటుంబములోనూవున్న పరిస్థితుల్ని తెలియ జేస్తవన్నమాట. ఈ సేకరణ కర్త జనాభాలెక్కలచట్టం ప్రకారం అమోదితమైన ప్రశ్నలు మిమ్మల్ని అడిగి మీరు ఇచ్చే సమాధానాలు వ్రాసుకోవాలి. ఈ చట్టపరిమితిని దాటి ఏ విధమైన ప్రశ్నలుగానీ వెయ్యడానికి వీలులేదు. అంతేగాక ఏ పొరుపైనా యీసందర్భంలో ఇచ్చినటువంటి సమాచారం చెప్పగూడనటువంటి వారికి ఇతను తెలియజేయడానికి వీలులేదు. తప్పువివరాలు ఇచ్చికముగా ఇవ్వడానికి అధికారం లేదు.

ఏ పొరుడుగాని యీ జనాభా లెక్కల సందర్భంలో ఇచ్చే సమాచారం చాలా రహస్యంగా ఉంచబడుతుంది పన్నుల విధింపు విషయంలోగానీ, పన్నుల సవరింపు విషయంలోగానీ, ఆ మాటకువస్తే ఏకోర్టులోగానీ యీ సమాచారం ఉపయోగించడం జరగదు. పరిపాలనకుగానీ, న్యాయ విచారణకుగానీ సంబంధించిన పదార్థాపు విషయంలో కూడా యీ సమాచారం ఏపొరుడిపట్లాఉపయోగించడం జరగదు. కానైతే, యీ జనాభా లెక్కల సేకరణ సందర్భంలో ఎవరైనా నేరంచేస్తే—అనగా సక్రమమైన సమాచారం అందజేయకపోవడము, కావాలని తప్పు సమాధానాలు ఇవ్వడం వంటివి— ఆ సందర్భములో యీ మినహాయింపు వర్తించదు. ఇదంతా ఎందుకంటే యీ జనాభా లెక్కల సేకరణ సందర్భంలో పౌరులు నిర్భయంగా సరైన సమాధానాలు ఇవ్వడంకోసం. ఈ జనాభా లెక్కల విషయం పౌరులు చక్కగా,పూర్తిగా, ఆయా ప్రశ్నలకు జవాబులు ఇవ్వడముపైన ఆధారపడి వుంటుంది. సత్యాసత్యధర్మాలకి పేరుగన్న భారత ప్రజానీకంవిషయంలో యీహామీపై సందేహించ పనిలేదు.

సేకరణ కర్తవద్ద రెండు ముసాయిదా ఫారాలుంటాయి. ఒకటి కుటుంబ పత్రం. ఇందులో ఆ కుటుంబానికి సంబంధించిన సమాచారం అంతా సేకరిస్తారు. రెండవది వ్యక్తిగత పత్రం. ఇందులో ఆ కుటుంబంలో వున్న ఒక్కొక్క వ్యక్తిని గురించిన వివరాలు సేకరిస్తారు.

ఈ కుటుంబ పత్రము అన్నది యీ జనాభా లెక్కల సేకరణలో కొత్త విషయం. ఇంతకు ముందు వున్నది కాదు. ఈ దేశంలో ఒక విచిత్రం ఏమంటే ఉత్పత్తి అయిన సరుకులన్నీ అమ్మకం ద్వారా సమాజానికి వెళ్లడం అంటూ జరగకపోవడం యీ సరుకులో చాలామటుకు అయా కుటుంబాలే వాడకంచేస్తూ వుండడం. ఈ సందర్భంలో కేవలమూ వ్యక్తుల్ని గురించి సమాచారం గనక సేకరిస్తే మరి ప్రయోజనం లేదు వెనకటి జనాభా లెక్కలలో కేవలమూ వ్యక్తిగతమైన సమాచారం సేకరిస్తూ వుండేవారు. ఈ లెక్కలలో యీ కుటుంబ పత్రంద్వారా దేశంలో వున్నటువంటి వివిధ కుటుంబాలు ఏ విధంగా జీవిక సాగిస్తున్నవో— వ్యవసాయం రీత్యాగానీ, మరే విధంగానీ—వివరంగా తెలుస్తుంది

కుటుంబసేవ్యమూ అంటే 1 ప్రభుత్వము నుంచి గానీ లేదా 2. ఇతరుల నుంచిగానీ, సొమ్ముకిగానీ, కాయకష్టానికిగానీ లేదా వాటాగాగానీ ఆ కుటుంబంసాగుచేస్తున్న భూమి. కొన్ని సందర్భాలలో ప్రభుత్వం నుంచి ఇతర వ్యక్తుల్నించి కూడా సేద్యానికి కొన్ని కుటుంబాలు ఇలా భూమిని తీసుకుని వుండవచ్చు. అటువంటి భూమిని స్థానికముగా వున్న భూస్వామ్యపద్ధతుల్ని అనుసరించి సమోదు చేయడం. ఇటువంటిభూమి కేవలమూ ఆ కుటుంబం వారు సాగుచేసేది మాత్రమే కానక్కరలేదు ఇతరులకు వారు కౌలుకిచ్చే భూమికూడా ఇందులో చేరుస్తారు.

ఇక కుటుంబాలు ఏవైనా ఒక పరిశ్రమగానీ, వృత్తిగానీ ఆధారముగా బ్రతుకుతున్నాయనుకుందాం. అయితే ఆ పరిశ్రమ ఏమిటో, సాలుకి ఎన్ని నెలలు దీనిద్వారా వారు పొట్టపోసుకుంటున్నారో యీ లెక్కలలో తెలుస్తుంది. ఈ విషయంలో కూడా అతి సులభమైన నిర్వచనాన్ని అధికారులు అవలంబిస్తున్నారు. కుటుంబ పరిశ్రమ అంటే ఆ కుటుంబ యజమానిగానీ లేదా కుటుంబంలో ఇతరులుగానీ, అందరూగానీ ఏ పరిశ్రమద్వారా ఉపాధి కలిగి వున్నారో అదే కుటుంబ పరిశ్రమ అని నిర్వచనం.

కుటుంబ సేవ్యంలోగానీ, పరిశ్రమలోగానీ పనిచేస్తున్న కుటుంబ సభ్యులు, జీతగాళ్ళు, సంఖ్య కూడా జనాభా లెక్కల కుటుంబ పత్రంలో ఉంటుంది.

కుటుంబ పత్రం వెనక జనాభా లెక్కల రికార్డు అంటూ ఒకటి నమోదు చేస్తారు దీంట్లో ప్రతి కుటుంబంలోనూవున్న ప్రతి వ్యక్తి యొక్క పేరూ, ఆ కుటుంబపు పెద్దతో సంబంధము, వయస్సు, వివాహం, వృత్తి మొదలైన విషయాలన్నీ ఉంటాయి. 1971వరకూ ఇది చాలా ఉపకరిస్తుంది. అదపాదడపా జననం మరణం వలనలకు సంబంధించిన మార్పులుచేస్తేచాలు యీ లెక్క ఎంతో ఉపయోగిస్తుంది. ఒకవేళ యీ మార్పులు చేయడానికి వీలులేకపోయినా 1961 తర్వాత దేశంలోని కుటుంబాల సందర్భంగా ఏ రకపు సమాచారంగానీ మచ్చుగా సేకరించేందుకు ఇది ఎంతో పనికివస్తుంది. అదే విధంగా యీకుటుంబపత్రాల వల్ల ఉత్తరశాఖ కుటుంబాల గురించి ఏవైనా మచ్చులెక్కలు తీసుకోవాలంటే వీలవుతుంది.

ఇకవ్యక్తిగతపత్రంవిషయం ఒక్కొక్కవ్యక్తికి ఒక్కొక్కపత్రంఉంటుంది దీనిలో ప్రశ్నలు చాలా సులభం. వీటికి సమాధానాలు అంతకన్నా సులభము. అయితే ఒక్కొక్క కుటుంబములో ఎవరెవరి విషయంలో యీ ప్రశ్నలు అడగవచ్చు? జనాభాలెక్కల సేకరణకర్త మీ ఇంటికి వచ్చిన సమయములో అక్కడ ఎవరెవరు వుంటే, వారు ఏవయసువారైనాసరే, వారిని గురించి అతను ప్రశ్నలు వేయవచ్చు. కాగా ఒక కుటుంబంలో యీ సంవత్సరం ఫిబ్రవరి 10 వ తేదీ మొదలు 28 వ తేదీలోగా ఆ ఇంట్లో ఉంటూ వుండిన ఒక వ్యక్తి యీ సేకరణ కర్త ఆ ఇంటికి వచ్చినప్పుడు అక్కడలేడనుకోండి అలాంటి వ్యక్తి విషయంలో కూడా సమాచారం ఇవ్వాల్సి వుంటుంది. ఈ వ్యక్తిగత పత్రంలో 18 ప్రశ్నలున్నవి పేరు, కుటుంబ యజమానితోగల సంబంధం గురించి ఒక ప్రశ్న. తరువాత స్త్రీయా పురుషుడా? వయస్సు, వివాహం, జన్మస్థలం గురించి మరొక వాలుగు ప్రశ్నలు. జన్మస్థలం గురించిన ప్రశ్నలో మూడు భాగాలున్నవి. ఒకటి జన్మస్థలం పేరు, రెండవది అది గ్రామమా పట్టణమా, మూడవది ఇప్పుడు వనతి స్థలంలో ఆ వ్యక్తి ఎన్నాళ్ళ నుంచి వుంటున్నాడు? సాంఘిక సంస్కృతి విషయాలను గురించి 8 ప్రశ్నలున్నవి. వీటలో ఒక ప్రశ్నకు 8భాగాలున్నవి. ఇవి జాతి, మతం కాక మూడవభాగం సదరు వ్యక్తి షెడ్యూల్డుకులానికిగాని, తెగకిగాని సంబంధించినవాడా అన్న దానిని గురించి. షెడ్యూల్డు తెగ, కులం గురించి పొరుడు ఖచ్చితమైన సమాధానం ఇచ్చి తీరాలి. అక్షరాస్యత, విద్యా ప్రమాణం గురించి కూడా ఒక ప్రశ్న వుంది. మరొక ప్రశ్న మాతృభాష గురించిన్ని ఆ వ్యక్తికి మరే భాషయినా మాట్లాడడం, అర్థం చేసుకోడం, ఉన్నదా అనిన్నీ. ఆర్థిక స్థితి గురించి ఐదు ప్రశ్నలు. నాలుగు పనిచేస్తున్నవారికి సంబంధించినవి, ఐదోది ఏ పనీ లేనివారికి. పనిచేస్తున్న వారి విషయములో సదరు వ్యక్తి (స్త్రీగాని పురుషుడుగాని) రైతుగానా? కూలీగానా? లేదా ఏవైనా కుటుంబ పరిశ్రమలోనా? లేదా యీ మూడుకాక మరే రకంగానైనా పనిచేస్తున్నారా? అన్నది వివరణ. ఎవరైనా ఒకరు రకరకాల పనులు గనుక చేస్తే, అది కూడా నమోదు చేస్తారు. ముఖ్యమైన పని ఏదో దానికి సంబంధించిన ప్రశ్నచుట్టూ చక్కించుట్టిన్నీ. రెండో రకం పనికి టిక్కుమార్కు పెట్టిన్నీ యీ సమాచారం నమోదు చేస్తారు.

వ్యవసాయేతర కార్యాలలోవుండే వ్యక్తుల విషయంలో అతను సరిగ్గా ఏ పని చేస్తున్నదీ, ఆ పరిశ్రమా, వృత్తి, సేవ మొదలైన విషయాల వివరణ పూర్తిగా సేకరిస్తారు. ముందుముందు దేశపు అభివృద్ధి ప్రణాళికల విషయములో ఇట్టి భోగట్టా ఎంతో వుపయోగిస్తుంది. ఇదేకాక పనిలోవున్న ఆసామీ తరహా ఎట్టిదో అంటే అతను యజమానియా? జీతగాడా? ఒంటరి పనిగాడా? లేక కుటుంబంలో పనివాడా? ఇత్యాది.

ఉపాధి సంబంధమైన ఏటువంటి పనినీ చేయని వ్యక్తి విషయంలో భోగట్టా ఇలా వుంటుంది. కేవలమూ, ఇంటికి సంబంధించిన పనులు చూస్తున్నారా? లేక విద్యార్థియా? బాలుడా? బాలికా? ఫించను దారా? ఇళ్లు అద్దెకిచ్చే ఆసామియా? విచ్చుగాడా? జైలులోవున్న బందీయా? నిరుద్యోగియా? లేదా ఉద్యోగంకోసం ప్రయత్నిస్తున్నవాడా? అన్న హంగాలు నమోదు చేస్తారు.

ఈ ప్రశ్నలు చాలా సులభమైనవి. వీటిలో ఉద్దేశ్యం అంతకన్నా సులభము. కించిత్తు జాగ్రత్త వహిస్తేచాలు, శ్రద్ధచూపిస్తేచాలు వీటన్నిటికీ మీరు పూర్తిగా సరైన సమాధానాలు ఇవ్వడం నిస్సందేహం.

శ్రీ ఆళ్వార్ స్వామి మృతికి సంతాప ప్రకటన

హైద్రాబాద్, ఫిబ్ర 9

శ్రీ సింగరాజు లింగమూర్తి హైదరాబాదునుంచి యిలా వ్రాస్తున్నారు:

తెలంగాణాలో రాజకీయ నైతన్యం, స్ఫూర్తిని కలిగించడమే కాక దేశోద్ధారక గ్రంథమాలను స్థాపించి, రాజకీయ, వైజ్ఞానిక, సాహిత్య గ్రంథాలను ప్రచురించి ఎంతో భాషా సేవచేసిన శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి హఠాన్మృతి ఆంధ్రభాషా వికాసానికి తీరనిలోటు అనడం అతిశయోక్తి కాదు. కీర్తికండూతికి, పదవీవ్యామోహానికి పాలుపడక నిర్మాణాత్మకమైన సేవచేసిన శ్రీ ఆళ్వారు స్వామిని అంతోఇంతో పరిచయమున్న ఏ మిత్రుడూ మరచిపోలేడు. ఆయన స్థాపించిన దేశోద్ధారక గ్రంథమాలను నిర్విఘ్నంగా కొనసాగించడానికి సాహితీబంధువులు శ్రేయోభిలాషులు పూనుకోవడం విధ్యుక్త ధర్మంగా భావించి తద్వారా ఆయన ఆత్మకు శాంతి కలిగించాలి. ఆయన ఎంతో శ్రమతో సమకూర్చినసాంఘికరిఫరెన్సు లైబ్రరిని నలుగురికి అందుబాటులో ఉండేట్టుగా పురపాలక సంఘం వారో, లేక మరేబాధ్యతగలసంస్థయోఅమర్చి దానికి "ఆళ్వారు స్వామి స్మారక రిఫరెన్సు లైబ్రరి" అనే పేరిడటం సమంజసంగాఉంటుందనిభావిస్తున్నాను

దుఃఖసాగరములోమునిగిన ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సంతాప సానుభూతులను తెలుపుతున్నాను.

శ్రీ పోతుకూచి సంతాప ప్రకటన

సాహితీ లోకంలో ప్రముఖ స్థానమాక్రమించిన శ్రీ వట్టికోట ఆళ్వార్ స్వామి అకాల అకస్మిక మరణానికి గురి అయినందుకు ఆంధ్ర విశ్వసాహితి అధ్యక్షులు శ్రీ పోతుకూచి సాంబశివరావు తనతరపున సంస్థతరపున సంతాపాన్ని తెలుపుతూ సానుభూతి ప్రకటించారు.

శ్రీశైలంలో శివరాత్రికి సాంఘిక సేవా శిబిరం

50 వేలమంది యాత్రికులు వస్తారని అంచనా

హైద్రాబాదు, ఫిబ్ర 9

ఈనెల 18న శ్రీశైలంలో జరిగే మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంలో భారత్ స్కౌట్స్, గైడ్స్ సంస్థ రాష్ట్రశాఖ కేంద్రాలయం 10వ తేదీనుంచి 15వ తేదీవరకుసాంఘిక సేవా శిబిరాన్ని 2వందలమందిస్కౌట్సుగైడ్లతో నిర్వహించ నిశ్చయించింది. ఈ శిబిరంలో కార్యకర్తలుగా నియుక్తులయిన స్వచ్ఛందసేవకులు క్షేత్రంలో ఉత్సవాలు జరిగే సమయంలో స్వామి దర్శించ వచ్చేయాత్రికులకు కావలసిన సదుపాయాలను ఏర్పరచడానికి కృషిచేస్తారు.

ఈ విధంగా రాష్ట్రశాఖ శ్రీశైలం లో శిబిరం నిర్వహించటం మూడవ పర్యాయం. ఈ యేడాది దాదాపు 50 వేలమందికి పైగా యాత్రికులు శ్రీశైల మల్లేశ్వరుని సందర్శనానికి వస్తారని అంచనా వేయబడుచున్నది.

రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ యీ సేవాశిబిరం నిర్వహణకు అవసరమైనంత ధనాన్ని కేటాయించినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర సంస్థకుచెందిన సన్నాహాల అసిస్టెంట్ కమీషనర్లు శ్రీయం. జి సాంబయ్య, శ్రీ ఎస్. కె. వి విలియమ్స్ ప్రభృతులు శిబిరంలో వుండి స్వచ్ఛంద సేవకుల విధుల నిర్వహణను గమనించి తగునలహాలిస్తారని భావించబడుచున్నది.

ప్రభుత్వ అతిథిసత్కారాధికారిగా శ్రీ ఎస్. కె. జెనర్జీ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

1961 ఏప్రిల్ 1వ తేదీ నుంచి శ్రీ ఎమ్ ఆర్. ఏ. బేగ్ స్థానే శ్రీ ఎస్. కె. జెనర్జీ కేంద్ర ప్రభుత్వ అతిథి సత్కారాధికారిగా పదవీ స్వీకారము చేస్తారని విదేశాంగమంత్రిత్వశాఖ ఒక పత్రికాప్రకటనలో వెల్లడించింది.

కాంగోలో ఇలియో ప్రధానిగా కొత్తప్రభుత్వం

అధ్యక్షుని ఆమోదముద్ర

లియొపాల్డువిల్లి, ఫిబ్రవరి 9

కాంగోలో కొత్త తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణానికి నిన్న కాంగో అధ్యక్షుడు జోసెఫ్ కసవాబు తన ఆమోదముద్ర వేశాడు. జోసెఫ్ ఇలియో యీనూతన ప్రభుత్వ ప్రధానిగా నియమింపబడ్డాడు. ఈ కొత్త ప్రభుత్వములో జస్టిన్ బొంబాకో, ఆల్బర్ట్ డెల్వాక్స్ మున్నగు ప్రాత ప్రముఖులే ఉండగలరట.

కేరళ ఉపఎన్నికలో కమ్యూనిస్టు గెలుపు

త్రివేంద్రం, ఫిబ్రవరి 9

కేరళలో పర్లి నియోజకవర్గము నుండి జరిగిన ఉప ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎం. వి. వాసు తన సోషలిస్టు ప్రత్యర్థి శ్రీ ఎ. ఎస్. దివాకరన్‌ను 12వేల ఓట్ల మెజారిటీతో ఓడించారు.

మాజీ కమ్యూనిస్టు మంత్రివర్గ సభ్యుడు డా॥ ఏ. ఆర్. మీనన్ మృతివల్ల యీ ఉప ఎన్నిక జరిగింది. నిన్న పోలింగ్ జరిగి నేడు ఫలితాలు వెల్లడింపబడ్డాయి.

ప్రకటన

నెంబరు: 1.
తేది: 4 2-1961.

డైరెక్టర్ ఆఫ్ మైన్సు అండ్ జ్యూయాలజీ, కార్యాలయము, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్.

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది యేమనగా యీ క్రిందగా జతపరచబడిన షెడ్యూలుకుసంబంధించిన యిసుకభూములు అనగా హైద్రాబాద్ జిల్లాలోనివి 1954 మైనరు మినరల్సు చట్ట ప్రకారము కైత్రాబాదులోయున్న హైద్రాబాదు జిల్లా కలక్టరు కార్యాలయమందు 24-2-61 మరియు 25-2-61 తేదీలలో ఉదయం 11—00 గంటలకు మూడు సంవత్సరముల కాలమువరకు అనగా 1-4-61 నుంచి 31-3-64 వరకు వేలము వేయబడుచున్నవి.

24-2-1961 శుక్రవారము ఉదయం 11-00 గం॥

I
1. మూసీనదిలో ఉస్మాన్‌సాగర్ నుండి సంగం వరకు.
2. మూసీనదిలో హిమాయత్‌సాగర్ నుండి సంగం వరకు.
3. మూసీనదిలో సంగం నుండి పాత బ్రిడ్జివరకు.
4. ,, పాత బ్రిడ్జినుండి ఛాదర్ ఘాట్ వరకు.
5. ,, ఛాదర్ ఘాట్‌నుండి క్రొత్తపేట వరకు.
6. ,, క్రొత్తపేటనుండి మారెడ్డిపల్లి వరకు.
7. ,, మారెడ్డిపల్లినుండి గోరెల్లి వరకు.
8. ,, గోరెల్లినుండి రాగైల్ బండ వరకు.

25-2-61 శనివారము ఉదయం 11-00 గం॥

II
1. పడమటి హైద్రాబాదు తాలూకాలో ఉత్తరదిశనయున్న అన్ని గ్రామములలోని కాలువలు.
2. పడమటి హైద్రాబాదులోగల దక్షిణ దిశనయున్న అన్ని గ్రామములలోని కాలువలు.
3. తూర్పు హైద్రాబాదులోగల ఉత్తర దిశనయున్న అన్ని గ్రామముల లోని అన్ని కాలువలు.
4. తూర్పు హైద్రాబాదులోగల దక్షిణ దిశన యున్న గ్రామముల లోని అన్ని కాలువలు.
5. ఛేవెల్లా తాలూకాలోగల అన్ని గ్రామములకు సంబంధించిన కాలువలు.
6. మేడ్

సెద్యపునీటి ప్రాజెక్టుల ద్వారా ఆదాయం పెంపుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

సేద్యపు నీటి ప్రాజెక్టులవల్ల వచ్చే ఆదాయాన్ని పెంపొందించేందుకు రాష్ట్రప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయి.

సేద్యపునీటి సౌకర్యాలు కల్పించడము ఫలితముగా పంటచేల దిగుబడి హెచ్చింది. రైతుల ఆదాయము పెరిగింది. అందువల్ల యీ సౌకర్యాలు కల్పించిన ప్రాంతమంతటా నిర్బంధముగా నీటి సెస్సు విధించడం అవసరం.

ఇదివరకటినుంచీ నిర్బంధముగా నీటి సెస్సును విధిస్తున్న రాష్ట్రాలివి: ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ, మద్రాసు. మహారాష్ట్ర తక్కిన రాష్ట్రాలలో ఇట్టి శాసనాలు పరిశీలనలో ఉన్నాయి.

ఒకే రాష్ట్రములో వివిధ ప్రాంతాలలో నీటితీరువారేట్లు ఒకే విధముగా వుండేటట్లు మార్పాలన్న ప్రతిపాదనను కూడా రాష్ట్రప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయి.

కొత్తగా అక్షరాస్యులైన వారికి పుస్తకాలు

ఎనిమిదవ పోటీ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్ర 9

కొత్తగా అక్షరాస్యులైనవారి కోసం రచింపబడిన పుస్తకాల ఎనిమిదవ పోటీకి 14 భారతీయ భాషలలో పుస్తకాలూ, వ్రాతప్రతులూ పంపవలసిందని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ గ్రంథకర్తలను కోరింది.

ఆ భాషలివి:-అస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడ, కాశ్మీరీ, మలయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ.

ఈపోటీకి వచ్చిన ఉత్తమ పుస్తకాలకు ఒక్కొక్కటి వెయ్యి రూపాయల విలువైన అయిదు బహుమతులూ, ఒక్కొక్కటి రు. 500ల విలువైన దాదాపు 35 బహుమతులూ అంటే మొత్తం దాదాపు 40 బహుమతులు బహూకరించబడతాయి.

ఆర్థిక, సాంఘిక, సాంస్కృతికవిషయాలను చర్చిస్తూ ఆ పుస్తకాలు కొత్తగా అక్షరాస్యులైన వయోజనులకు ఉపయోగకరంగా వుండాలి. వాటిలో దాదాపు 32 పేజీలుండాలి. డెమీ-ఆక్టేవ్ సైజులో ఆ పుస్తకాల పుటల సంఖ్య 48 కి మించరాదు.

పర్కాల మహిళా మండలిసభ్యుల పర్యటన

హైదరాబాదులో

హైదరాబాద్, ఫిబ్ర 9

వరంగల్ జిల్లా పర్కాల్ మహిళా మండలికి చెందిన 45 గురుమహిళలు (స్టడీ టూర్ లో) ఇటీవల కుమారి సత్యవతి నాయకత్వాన హైదరాబాదువచ్చారు. ఆ బృందం మూడురోజులపాటు వుండి యిక్కడ చూడవలసిన విశేషాలను తిలకించారు. మొదటిరోజున సాలార్ జంగ్ మ్యూజియం, ఎగ్జిబిషన్ లోని కుటుంబనియంత్రణవిభాగం చూశారు. మిగిలిన రెండు రోజులలో గ్రామసేవకుల శిక్షణకేంద్రం, సారధిస్టూడియో ఉస్మానియా విశ్వవిద్యాలయం, అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనం మొదలయిన వాటిని సందర్శించారు.

ఈ పర్యటనను పర్కాల్ పంచాయతీ సమితి యే ర్పాటు చేసిందని తెలుస్తున్నది.

సన్నూర్ లో 'ఎగ్జిబిషన్'

జాతర సందర్భములో నిర్వహణ

వరంగల్, ఫిబ్రవరి 9

వర్ధన్ పేట పంచాయతీసమితి ఆధ్వర్యాన సన్నూరులో గతనెల 31 నుంచి యీనెల 5 వరకు సాగిన జాతర సందర్భములో స్థానిక అభివృద్ధి కార్యకలాపాలను వెల్లడి చేయు వస్తుప్రదర్శనం నిర్వహించబడింది. ఈ రెండింటిని చూడటానికి వచ్చిన వారికి వినోదార్థము ఫిలిం ప్రదర్శనంకూడ ఏర్పాటు చేయబడినది.

సరళ; సుందర భాషలో ఆ పుస్తకాలు రచింపబడాలి. తగినన్ని బొమ్మలుండాలి.

ముద్రితగ్రంథం, లేదా వ్రాతప్రతి తాలూకు నాలుగు ప్రతులనుపంపాలి.

బహుమతి పొందిన ప్రతి పుస్తకం తాలూకు 1500 ప్రతులను అభివృద్ధి బ్లాకులలో పంపిణీచేసేనిమిత్తం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఖరీదు చేస్తుంది.

చాలావరకూ, మార్చబడిన పోటీ నియమావళి ప్రతులను "సెక్షన్—ఎస్. డబ్ల్యు 2, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ" అన్న చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును. ఈపోటీకి ప్రతులు పంపడానికి ఆఖరు తేదీ 1961 ఏప్రిల్ 30.

సెంట్రల్ రైల్వే- టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనిని అంగీకరించినప్పటినుండి 6 మాసముల లోపున పూర్తి చేయుటకుగాను 28-2-1961 మధ్యాహ్నం 12-00 గం॥ వరకు అందునట్లు నిర్ణీతఫారములో టెండర్లు కోరబడుచున్నవి.

	అంచనా ఖరీదు రు.	డిపాజిట్ పైకం రు.
1. లాలాగూడ: ఐ.ఆర్.ఎస్.ఎస్.ఇ.టి. స్కూల్ 3 వ తరగతి స్టాఫ్ క్వార్టర్లు. IV (S/S) టైప్ క్వార్టర్లు 4 యూనిట్లు మరియు II (M/S) టైప్ క్వార్టర్లు 6 యూనిట్ల నిర్మాణము.	76,000/-	1,900/-
2. లాలాగూడ: మెడికల్ అండ్ ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్, అపరేటింగ్ కాస్టు అకౌంట్స్ 3 వ తరగతి స్టాఫ్ కు III (M/S) టైప్ క్వార్టర్ల 8 యూనిట్ల నిర్మాణము.	53,000/-	1,325/-

ఇతర వివరములు, టెండరు ఫారములు ప్రతిది రు. 2/- చెల్లించిన డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి), సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

"అన్నట్టు నా హెర్క్యులిస్ తాళం వేశానో లేదో చూసుకొని వస్తా"

హెర్క్యులిస్ అతని అమూల్యమైన చరాస్తి

మీరు సైకిలు కొనుక్కోవాలంటే మీరూ మీ వాళ్లూ కూడా అనేకవిధాల ఖర్చులు తగ్గించుకోవలసి రావచ్చు — బస్సులకనండి, కాఫీ విహారాలకనండి, సిరాసారే అనండి, నగా నట్రా అనండి....

అందుచేత ఆ కొనేదేదో ఉత్తమోత్తమమైనదే కొనాలనిపించడం సహజం. హెర్క్యులిస్ కొనండి. కంటికి ఇంపైన రూపం, ఎదురుగాలిలో కూడా సునాయాసంగా వెళ్లడానికి అనువుగా తీర్చిదిద్దిన రూపురేఖలు, హాయిగా, సాఫీగా సాగిపోయే నడక — ఇవి దీనికి ప్రథమస్థానం సంపాదించిపెట్టాయి. ప్రపంచానికిని 134 పైచిలుకు దేశాల్లో హెర్క్యులిస్‌నే మిగతావాటిమీద ఎన్నికచేస్తున్నారు.

ఇండియాలో అన్నిటికన్నా పెద్దదైన ఫ్యాక్టరీలో, సర్వాంగ సమగ్రమైన సాధన సంపత్తితో నిర్ణీత ప్రమాణాలకు తూచి తప్పకుండా తయారుచేసిన విభాగాలతో హెర్క్యులిస్ సైకిలు నిర్మించబడుతోంది.

"స్ప్రే-గ్రేనొడైజింగ్" పద్ధతిలో తుప్పు పట్టడానికి ఏమాత్రం అస్కారం లేకుండా కట్టుదిట్టం చేస్తారు. అపైన ముమ్మారు ఎనామెల్ చేయడంవల్ల సైకిలు ధగధగ మెరుస్తూ వుంటుంది.

మీ సైకిలు పెట్టుబడిలాటిది-హెర్క్యులిస్ మీ సొమ్ముకి పూర్తి విలువనిస్తుంది.



హెర్క్యులిస్

సైకిల్ అంటె ఎక్కువైనది — అది మీ ప్రాణమిత్రుడు

తయారీ:
టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు — మద్రాసు దగ్గర

గ్రామవార్తలు

అర్వపల్లి దేవస్థానములో క్రీడోత్సవాలు

సూర్యాపేట, ఫిబ్ర 9

సూర్యాపేట తాలూకా అర్వపల్లి దేవస్థానంలో జరిగిన యువజనక్రీడోత్సవాలలో గెలుపొందినవారికి నల్లగొండ జిల్లా పరిషత్ శాఖాధ్యక్షుడు శ్రీ టి. వి సీతారాంరావు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సమావేశంలో జిల్లా పరిషత్ అధ్యక్షులు ఈ విధముగా పేర్కొన్నారు. అర్వపల్లి దేవస్థానం భగవత్ భక్తులకు కేంద్రం. జిల్లాలో ఒక సంస్కృతి కేంద్రం. ఇటువంటి పవిత్రమయిన స్థలములో యువజనుల క్రీడోత్సవాలు జరగటము చాలా హర్షించవలసిన విషయం. మతంపేరిట పార్టీల పేరిట క్రోధ భావాలను ప్రజల మధ్యలను పెంచుకోవడం దేశాభ్యున్నతికి తీరని నష్టాన్ని కలిగిస్తాయన్నారు. ఏమతం గాని, ఏ పార్టీ గాని తనకార్యక్రమాలను కొనసాగించుకోవచ్చును. కాని ఆ కార్యక్రమాలు ఇతరులకు ఏ విధమయిన కష్టం గాని, నష్టం గాని కలిగించని ఒక పరిధిలో మాత్రము ఉంటే మనస్పర్ధలకు వైషమ్యాలకు సమాజంలో చోటు లభించదన్నారు మనం రెండవప్రణాళికనుంచి మూడవ ప్రణాళికలో ప్రవేశించబోతున్నాము రెండవ ప్రణాళికలో నష్టంవాటిల్లినా అధికమయిన అభివృద్ధిని మాత్రము సాధించగలిగామన్నారు. మూడవ ప్రణాళిక విజయం ప్రజల జీవులపయి ఆధారపడియుంది. ప్రణాళికల విజయానికి పార్టీల విభేదాలు లేకుండా సహకరించాలని అభ్యర్థించారు. పిదప సూర్యాపేట డిప్టి తహశీల్దార్ శ్రీ మురళీధరరావు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఎం. ఎల్. ఏ ప్రసంగించారు.

(మా. వి.)

ఆదిలాబాదులో అనధికారుల అధికారుల, సమన్వయసదస్సు

ఆదిలాబాదు, ఫిబ్రవరి 9

ఆదిలాబాదుజిల్లాలోని పంచాయతీ సమితుల అధ్యక్షులు, బ్లాక్ అభివృద్ధి శాఖాధికారులు, విస్తరణాధికారులు జిల్లా అధికారులు యిక్కడ కలెక్టర్ కార్యాలయములో గతవారములో సమావేశమైనారు.

ఈ సమావేశాన్ని అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ యే ర్పాటు చేశారు.

బ్లాక్‌లకు సంబంధించిన పంచవర్ష ప్రణాళికలఅంశాలు, గ్రామాలఉన్నతి పథకాలు బ్లాక్ కార్యకలాపాలలో ప్రజల పాత్ర మొదలైన విషయాలు. నిర్బంధ ప్రాథమిక విద్య, గ్రామ పారిశుద్ధ్యం గురించి చర్చలు జరిగాయి.

కలెక్టర్ సభికులనుద్దేశించి చేసిన ప్రసంగంలో యిలాంటి సమావేశాలు అభివృద్ధి కార్యక్రమాలను చురుకుగా కొనసాగించడానికి దోహదంచేస్తాయని యిటి జరుగుతూవుండటం అవసరమని అన్నారు. జిల్లా అధికారులు బ్లాక్ కార్యకలాపాలలో శ్రద్ధతీసుకొనికృషి చేయాలని ఆయన సలహా యిచ్చారు.

జనాబ్ ఖురేషీ మాట్లాడుతూ సహకారము, జిల్లా అధికారులలో సమన్వయ దృక్పథం వుండవలసిన ఆవశ్యకతను పేర్కొని, వాటిని ఉపేక్షించరాదని సూచించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. నరసింహారెడ్డిజిల్లాలోని వెనుకబడ్డ వాతావరణాన్ని ప్రస్తావించి, వీనినుంచి బయట పడటానికి, ప్రత్యేక నిధులు గిరిజన గ్రామాలకై కేటాయించాలని కోరారు.

జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల అధ్యక్షులకిచ్చే గౌరవ వేతనాలు తృప్తికరంగా పెంచాలని సభ్యులు సమావేశంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేక మహాయాగము

కొత్తపల్లి, ఫిబ్ర 9

స్వస్తిశ్రీ శార్వరినామ సంవత్సర పాల్గుణ శు॥ 2 తేది 16-2 1961 మొదలుకొని పాల్గుణ శు॥ 11 తేది 26-2-1961 వరకు కరీంనగరం జిల్లా సమీపమున కొత్తపల్లి యను గ్రామమున శ్రీ సీతారామస్వామి దేవాలయావరణయందు ప్రపంచ శాంతి కొరకు శ్రీశ్రీ పరమహంస శాంతానంద యోగీశ్వరులవారి ఆధ్వర్యమున శ్రీ సీతారామస్వామి సామ్రాజ్య పట్టాభిషేక మహాయాగము 109 హోమకుండములతో జరుగును.

రూ. 300 నుండి రూ. 500 వరకు సహాయము చేయువారు హోమకుండములకు యజమానులుగా ఎన్నుకొనబడుదురు. వారికి అన్ని వసతులు కల్పించబడును.

ప్రతిదినము ప్రభాతభేరి, సంగీత సభ, భాష్యప్రవచనము, హవనము, పారాయణము, జపములు, భాగవత కాలక్షేపము, రామాయణ కాలక్షేపము, గీతాప్రవచనము, హరికథా కాలక్షేపము, హారతి, తీర్థప్రసాదములు ఉండును.

నల్లగొండలో కళా సమితి

నల్లగొండ, ఫిబ్ర 9

నల్లగొండలో లలిత కళల ప్రాముఖ్యమును గుర్తించి వివిధ కళా క్షేత్రములలో కృషిసలిపే స్థానిక కళాకారులంతా యీనెల 5న యిక్కడ పంచాయతి సమితి కార్యాలయంలో సమావేశమైనారు. సమావేశమునకు అసిస్టెంటు ట్రెజరీ, ఆఫీసరు శ్రీ సుబ్బారావు అధ్యక్షత వహించారు. పురుషోత్తంరావు ప్రార్థనగీతముతో సమావేశము ప్రారంభమైనది. కందిబండ హనుమంతరావు ఆశయా దర్శములను గురించి యిలా ప్రసంగించారు. "సారస్వతము, సంగీతము, చిత్ర లేఖనములకు గల అవినాభావ సంబంధమును వివరించినారు. ప్రభుత్వము కూడ కళలను ప్రోత్సహించుచున్నది. కళాకారుడు తనశక్తిని అవకాశము దొరికినపుడు ప్రదర్శించవలయునని ఉత్సాహపడుతుంటాడు. కావునవారికి ప్రోత్సాహ మివ్వాలి. అవకాశము కల్పించాలి."

డి. సత్యనారాయణరాజు మాట్లాడుతూ స్వీయ గానానుభవములను తెలుపుతూ "సామరస్యభావముతో యద్విధమైన కలహములు లేకుండా కళలను, కళాకారులను ప్రోత్సహించటమే ఈ సంఘ ఉద్దేశ్యముగా యుండా" అని సలహా యిచ్చారు.

పండిట్ రంగాచార్యులవారు తమ దీర్ఘోపన్యాసములో యిలా పేర్కొన్నారు. ఎన్నో సంఘములు యీ నల్లగొండలో ఏర్పడ్డాయి. కాలక్రమేణ అవి రూపు మాశాయి, ధనాభావము వలన అలా జరిగిందని నా భావము. కాబట్టి దృష్టిలో యుంచుకొని భవిష్యత్తులో అడుగిడటము మంచిదని ఆయన ఆశీస్సు లందచేశారు.

తర్వాత సభ్యులు తామంతా ఒక సంస్థగా యేర్పడుటకు నిశ్చయిస్తూ దానికి" లలితకళాసమితి" అని నామకరణము చేయుటకు తీర్మానచేశారు.

ఆ తీర్మానంలో కళలను కళాకారులను ప్రోత్సహించుటయే దీని ఆదర్శమని వివిధ కళా క్షేత్రములలో పని చేసేవారికి యిందులో సభ్యత్వముండగలదని పేర్కొనబడింది. ముందుగా ఒక ఉపసంఘమును ఏర్పరచారు. దాని ద్వారా జరిగిన కృషిని తోగట్టాను ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో సంస్థ సభ్యుల ఆమోదమునకు పంపాలని ఉపసంఘ సభ్యులను కోరారు. శ్రీ హనుమంతరావు ఆ సంఘమునకు కన్వీనరుగా నియమితులయ్యారు.

తమ అధ్యక్షోపన్యాసములో శ్రీ సుబ్బారావుగారు ఉత్సాహవంతులైన వ్యక్తులు లేక సంఘములు మూలపడుతున్నవన్నారు.

వ్యాగన్ల కొరత వల్ల బియ్యం ఎగుమతుల నిల్వ!

మిల్లర్ల ప్రతినిధి వివరణ

విజయవాడ ఫిబ్ర 9

బియ్యం ఎగుమతులకు రైల్వే వాగన్లు సరిగా సరఫరా కానందువల్ల బియ్యపు మిల్లులు మూతపడే పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి మొన్న చేసిన ఒకప్రకటనలో వెల్లడించారు. దానిలో ఇంకా ఆయన యిలా తెలిపారు. గత రెండు మూడు మాసాలుగా రేళ్లమైనూరు, మద్రాసు రాష్ట్రాలకు బియ్యము ఎగుమతి చేయడానికి తగినన్ని వాగన్లు లభించని కారణాన దీనికి సంబంధించిన వర్తక లావాదేవీలన్నీ స్తంభించి పోయాయి. అంతేకాకుండా సరుకు నిల్వలు యెక్కువగా వుండటచేత తప్పనిసరిగా మిల్లులు మూయవలసిన స్థితి యేర్పడింది. దీనివల్ల ధాన్యం మిల్లులకు విక్రయించే రైతులు అన్ని విధాలైన యిబ్బందులకు గురి కావలసివచ్చింది. ఈవిషయాలను రైల్వే శాఖకు రాష్ట్ర ప్రభుత్వమునకు ఎన్ని విజ్ఞప్తులు పంపుకొన్నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన వివరిస్తూ, ప్రస్తుత సర్కారు జిల్లాల్లో మిల్లులలో 80 వేల వాగన్లకు సరిపోయే బియ్యం ఎగుమతి కాకుండా నిలిచిపోయి వున్నదని అన్నారు.

8 వ సంయుక్త వారము!
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-0, 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

హైదరాబాద్ పిలుపు
మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని

సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘ వ్యాధుల నివారణకు.

హైదరాబాదు నందు
ప్రతి నెల 10 వ తేదీ
(ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥)
కాశ్మీర్ హోటల్,
కింగ్‌కోఠిరోడ్.
(ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

మెసర్స్ అల్వసూర్యవారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, ఫిబ్రవరి 9
(క్వింటల్ ధరలు)

జానకరాంలు	52-00	54-50
గర్కలు	47-00	50-00
పాలకుర్కులు	52-00	54-50
24 నంబర్లు	61-00	65-00
బంగారుతీగెలు	63-00	67-00
గుజ్జలు	54-00	55-50
గొట్టెబియ్యం	45-00	49-00
కుసుమబియ్యం	58-10	58-50
దొడ్డిబియ్యం	50-00	52-50
చెంబరు గం॥	54-00	56-00
పాంబర్లు	63-50	67-50
కొత్తపాంబర్లు	58-00	62-50
మాకలు	31-00	41-00
వరంగల్ సాం. పా॥	73-50	74-0
బన్సి గోధుమలు	48-00	52-00
కున్నలు	55-00	57-00
కందులు పెద్దవి	86-00	87-50
కందులు చిన్నవి	81-50	84-00
మినుములు	50-00	54-00
పెసలు	44-00	45-50
తెల్లం కొ॥	85-00	88-00
పెసళ్ళు కొ॥	50-00	58-50
తెల్లశొన్నలు	41-00	44-0
పచ్చశొన్నలు	80-00	82-00
మిరపకాయలు	90-00	188-00
పసుపు	97-00	101-0
ఉల్లిగడ్డ కొ॥	12-00	18-00
చింతపండు కొ॥	55-00	85-00
నల్ల పులువలు	52-00	58-0
తెల్లపులువలు	124-00	140-00
నల్లనువ్వులు	40-00	41-00
పల్లి కాయపప్పు	54-00	56-60
చిన్న కాయపప్పు	48-00	50-50
శెనగపప్పు	55-00	59-00
పెసరపప్పు	64-00	65-0
మినుపపప్పు	68-00	70-00
ఆముదాలు	59-00	61-0
లంకపిండి	41-00	42-50
ఇలాతిదాన చి॥ 18	76-00	78-00
యెర్రనువ్వులు	121-00	180-00
యెర్ర బొబ్బర్లు	43-00	50-5
అల్లం	45-00	55-0
యెల్లిగడ్డ	4[illegible]-00	55-0
పల్కునూనె	198	75
ధనియాలు	75-00	97-00
పల్లికాయలు	64-000-006	
శర్బతిగోధుమలు		
లంకపప్పులు	39-00	
యెర్ర గోధుమలు	42-00	46-00

నేడే చూడండి!
రాజశ్రీ ప్రొడక్షన్స్:
శాంతి నివాసమ్
నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి.
జగత్ టాకీస్
సైదాబాదు.
ఆటలు: 2-30, 6-00, 9-30.
ఫిబ్రవరి 19 సోమవారము
అర్ధరాత్రి 1-0 గం॥ ప్రత్యేకఆట.

6 వ సంయుక్త వారము
ఇంపైన సంగీతము, శ్రావ్యమైన పాటలులతో నిండిన
ఉత్తమ సాంఘికచిత్రము.
వేలాది ప్రేక్షకులచే థియేటర్లు క్రిక్కిరిసి పోతున్నవి.

ఆర్. ఆర్. పిక్చర్స్
ఇంటికి దీపం ఇల్లాలే
(తెలుగు)
డా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజ, జగ్గయ్య, ఇ. వి. సరోజ, రేలంగి.
సాగర్ అజంతా రామా
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥
(Trupix) —విజయ విడుదల.

4 వ సంయుక్త వారము
పంచదీప్ చిత్రా వారి
ఆంచల్

నటీనటులు:
అశోక్‌కుమార్,
నిరూపరాయ్, సంధ్యా,
లలితా పావర్,
నిర్మాత, దర్శకుడు
వసంత్ జోగ్లేకర్
మ్యూజిక్:
సి. రామచంద్ర
రాయల్ మనోహర్
హైదరాబాదు. సికింద్రాబాదు.
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
మరియు విజయటాకీస్—లాహూర్.
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

18 వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్స్ వారి
కనకదుర్గ పూజా మహిమ
రీగల్ టాకీస్ - ఖైరతాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
రేపటి నుండి: విజయలక్ష్మి-అమీర్‌పేట్.
5 వ వారము ప్రభాత్-నిజామాబాద్.
8 వ వారము: భవానీ టాకీస్- భువనగిరి.
2 వ వారము: తీరందాజ్-సిర్పూర్. సిటీ-రాయ్‌చూర్.
రేపటినుండి: భారత్-మహబూబ్‌నగర్.
—పూర్ణా విడుదల.

10 వ సంయుక్త వారము
ఎ. వి. ఎమ్స్. సాంఘికచిత్రము

బిందా (హిందీ)
ప్రభాత్- హైదరాబాద్.
అలంకార్- సికింద్రాబాద్.
3 ఆటలు: 2-45, 6-15, 9-30.
శివరాత్రి సందర్భమున 18-2-61 తేదీన అర్ధరాత్రి 1-30 గం॥ ప్రత్యేక ఆట.
(Bahar) —కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.

నేడే చూడండి!
హోమి వాడియా వారి:
జింబో నగర ప్రవేశం
(తెలుగు)
డా॥ చిత్రా, అజాద్, భగ్‌వాన్, పెడ్రో.
ప్రకాశ్- మంగల్ హాట్
ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.
(Nima) —చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

10 వ సంయుక్త వారము
అన్నపూర్ణా వారి

వెలుగునీడలు
(తెలుగు)
డా॥ నాగేశ్వరరావు, రేలంగి, రంగారావు, సావిత్రి, గిరిజ, సూర్యకాంతం, సంధ్య.
దీపక్ హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
శ్రీనివాస్ వరంగల్
ఆటలు: 2-15, 6-00, మరియు 9-30 గం॥
(Nima) —నవయుగ రిలీజ్.

1961 క్యాలెండర్‌లో మీ ఫొటోల పొందుటకు

నేడే తుదవకాశము

ఫిబ్రవరి 1వ తేదీ తర్వాత 1961 క్యాలెండర్‌లో మీ ఫొటోలను గాజా ప్రకారం గ్రీ కోరికి ఎదురుగల మా అమ్మకపు డిపోలో ఉ॥ 10-00 నుండి, సా॥ 5-00 మధ్యన పొందగలని తెలుపుచున్నాము

హైద్రాబాద్ కెమికల్ & ఫార్మాస్యూటికల్ వర్క్స్ లి.,

ఇస్ఫెస్‌లోస్

గ్రేప్ వాటర్

(A. A.) సియారీ దాగులు.

సవరణ

8-2-61 తేదీ మా పత్రిక 4 వ పేజీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్ హెండు ప్రకటనలో దిగువ సంతకము చేసినవారి అనునట్టి దానిని ప్రకటన క్రింద "అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, రీజనల్ రీసర్చ్ లేబొరేటరీ, హైద్రాబాద్-9" అని చదువుకోగలరు

(SABA)

24-2-61 నుండి విడుదల

★

1961 వ సంవత్సరపు విశిష్టతను చూపు 3 అద్భుత విశేషములు

అమెరికా

నూతన అధ్యక్షులైన శ్రీ జాన్ ఎఫ్. కెన్నడీ అధ్యక్షతన సరిహద్దు రాష్ట్రపులోని సర్దు ఐక్యరాజ్యాల పెంపొందించుట.

బ్రిటన్

పొరుగు రాష్ట్రముల సఖ్యతాభివృద్ధికై ఎలిజబెత్ రాణి ఇండియా పర్యటన చారిత్రాత్మకమై జాతి స్థాయికి దోహద మొసగును.

ఇండియా

ప్రజాస్వామ్యములో ప్రేమాభిమానములు పెంపొందించుటకు ఉత్తమ చలన చిత్రములు తయారుచేయుట.

★

రాజ్ కపూర్స్;

జిస్ దేశ్ మే గంగా బహతీ హై

-: తారాగణం :-

* రాజ్‌కపూర్,
* పద్మిని,
* ప్రాణ్,
* చంచల్,
* లలితాపవార్,
* రాజ్ మెహర,
* తివారి,
* సులోచన.

సంగీత:
శంకర్ జైకిషన్

మీ అభిమాన థియేటరులలో

(Nima) డిస్ట్రిబ్యూటర్స్: దిల్ షాద్ ప్రయివేట్ లిమిటెడ్.

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ.సి. పట్టర్ధన్ మూడు వాయిదా తీర్మానాలను త్రోసివేశారు ఈ వాయిదా తీర్మానాలు మూడూ జబల్పూరులోని మత కలహాల పరిస్థితి సంబంధించినవే ఈ తీర్మానాల్ని శ్రీ ఎల్. ఎన్. గుప్త (హిందూ మహాసభ), హెచ్ బి. జోషి (జనసంఘం), వి. కె. సక్లేచా (జనసంఘం) ప్రతిపాదించారు.

ప్రజా సోషలిస్టు పార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ సి. పి. తివారీ నిన్న విధాన సభలో ముఖ్యమంత్రి శ్రీ కట్టూ జబల్పూరు పరిస్థితిపై తప్పుడు ప్రకటన చేసినందుకు తెచ్చిన సభా హక్కుల తీర్మానం కూడా త్రోసివేయబడింది

SYLVEX
P.V.C. INSULATED WIRES

పి.ఐ.ఆర్ & సి.టి.ఎస్.

సిల్‌వెక్స్ కేబుల్ కంపెనీ

బొంబాయివారిచే తయారు చేయబడినవి

సోల్ ఏజంట్లు

New India Trabing Corporation
Kerwala Building
Lohar chawl
BOMBAY-2.

నేడు సా॥ 3-30 గం. గొప్ప విడుదల

కడుపుబ్బ కవ్వించి నవ్వించు అనిమాన కథా వస్తువు ఇంపైన పాటలువిని ఆనందించండి!

1. దిల్ దార్ తూహై మేరా ప్యార్ తూ హై ఎక్ బార్ కరోజి అప్నా హి మానో అప్నా హి జానో ఆంఖే చార్ కరోజి.
2. జబ్ జబ్ మోరే పాయల్ బాజె లోగ్ కహే దిల్ ధడ్కే దేఖ్ కె మోరె ఛల్ బల్ దేఖ్ కె మన్ మె బజ్రియా ఖడ్కె.
3. మై తుమారె నజరెకర్ దేఖ్ లిలాగు ప్యారి నజర్ దేఖ్ తో.
4. నా మై గోరి నా మై కాలి జాతోకి చాల్ నిరాలి.

ఏస్పి ఇరాని సమర్పించు:

సూపర్ పిక్చర్స్‌వారి: బిల్డ్ క్యాట్ అనే

బొంబై-కి-బిల్లీ

సుపర్ పిక్చర్స్ వారి బంబాయి కి బిల్లీ

దిగ్దర్శన జహుర్ అహ్మద్ సంగీత ఖయ్యామ్

తా: కుమ్ కుమ్, సుధీర్, టక్ టక్, హీరాలాల్, ముకి.

స్టేట్ వయా పూల్ | జియా మల్లేపల్లి | షీష్‌మహల్ ఆమీర్ పేట

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Trupix) — సూపర్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

రేపు మధ్యాహ్నం 12-30 నుండి విడుదల

ప్రపంచ ఖ్యాతిగాంచిన రాక్-ఎన్-రోల్ నృత్యములతో ప్రదర్శింపబడు అత్యుత్తమ చిత్రము.

సర్దార్ ఇక్‌బాల్ సింగ్ ఇంగ్లీషు వివాహ గీతమాలలో ప్రచారము!

ప్రభాత్ ఫిల్మ్స్

ఏక్ ఫూల్-చార్ కాంటే

తా: సునిల్ దత్, వహీదా రెహమాన్, ధుమల్; జేవిడ్, షకీల్ ఖాన్ & జానీవాకర్.

★

దర్శకత్వం: భప్పి సోని

సంగీతం: శంకర్ జైకిషన్.

లిబర్టి అమీర్‌బాగ్. | ప్రకాష్ మంగళ్ హాట్. | ??? సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30 మరియు 9-30. రెండు థియేటర్లలోని సోమవారము శివరాత్రి సందర్భమున అర్ధరాత్రి 12-30 గం ప్రత్యేక ఆటలు

ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Nima) — శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd for the Golkonda Printing Press Hyderabad (A. P.)

పాఠశాలల వేళలు మార్పు, అదనపు సెలవలు

రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణకై సౌకర్యాలు

హైద్రాబాదు, ఫిబ్రవరి 9

జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ రాష్ట్రగవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడొక సందేశం విడుదల చేశారు. పదేళ్ళకొకసారి జరిగే యీ జనాభా లెక్కల సేకరణ మన దేశంలో పదవసారిగా ప్రారంభమౌతున్నది.

ఎన్యూమరేటర్లతో అన్నివిధాలా సహకరించి వారు అడిగే ప్రశ్నలకు సరైన జవాబు లివ్వాల్సిందిగా గవర్నర్ శ్రీ సచార్ పౌరులను అభ్యర్థించారు.

పదవ తేదీ ఉదయం రాష్ట్ర జనాభా లెక్కల సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్ ప్రథమంగా రాజ్‌భవన్‌కు వెళ్ళి గవర్నర్‌తో యీ జనాభా లెక్కల సేకరణను ప్రారంభిస్తున్నారు.

జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం జయప్రదంగా ముగిసేందుకు వీలుగా అవసరమైన నియుక్తులైన అధ్యాపకులూ తదితర విద్యాశాఖ సిబ్బందికీ ప్రభుత్వోద్యోగులకూ ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల శాఖ సూపరింటెండెంటు సూచనపై దిగువ పేర్కొన్న సౌకర్యాలు కల్పించబడినట్లు నేడొక ప్రభుత్వ ప్రకటన వెల్వడింది.

జనాభాలెక్కల సేకరణకు నియోగితులైన అందరు అధ్యాపకులూ, తదితర విద్యాశాఖ సిబ్బందీ మార్చి 1 నుంచి 5 వరకూ తమ పాఠశాలలలోనూ కళాశాలలలో నూ తమ మామూలు విధులు నిర్వర్తించక్కరలేదు. రాష్ట్రంలో అన్ని పాఠశాలలను ఫిబ్రవరి 11, ఫిబ్ర 18, ఫిబ్ర 25, మార్చి 4 తేదీలందు వచ్చే శనివారాలలో మూసివేస్తారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మార్చి 5వ తేదీ వరకూ తెలంగాణాప్రాంతంలోని పాఠశాలలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ, ఆంధ్రప్రాంతంలోని పాఠశాలలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పనిచేస్తాయి. హైద్రాబాదు నగరంలో పాఠశాల విద్యార్థుల సౌకర్యానికై ఏర్పాటైన ఆర్ టి. సి బస్సుల వేళలుకూడా యీ కొత్త వేళలకు అనుగుణంగానే మార్చబడ్డాయి.

జనాభాలెక్కల సేకరణకు నియోగితులైన రాష్ట్రప్రభుత్వ సిబ్బంది ఫిబ్రవరి 10 నుంచి 28 వరకూను, మార్చి 2 నుంచి 5 వరకూను ఆఫీసు పనిచేసే రోజులలో ఆఫీసుకు మధ్యాహ్నం 1 గంటకు వచ్చేందుకు ప్రభుత్వం అనుమతించింది. మార్చి 1 న సెలవు ప్రకటించబడింది (జనాభా లెక్కల సేకరణ విశేషాల్ని గురించిన ప్రత్యేక వ్యాసం 2 వ పేజీలో- సం॥)

నాటకకళలో డిప్లొమా కోర్సు

హైద్రాబాదు, ఫిబ్రవరి 9

నాటక కళలో రెండుసంవత్సరాల డిప్లొమా కోర్సు శిక్షణ ఇవ్వడానికై కేంద్ర సంగీత, నాటక అకాడమీ, జాతీయ నాటక పాఠశాల, ఆసియా థియేటరు ఇన్‌స్టిట్యూటు అనే సంస్థను నెలకొల్పినది. ఒక్కొక్క కోర్సులో 25మంది విద్యార్థులకు ప్రవేశం కలిగింపజేస్తారు. కోర్సు ప్రతి ఏటా జూలైలో ఆరంభమవుతుంది. 1961 - 62 వ సంవత్సరానికి విద్యార్థులను చేర్చుకోవడం మే 15 న వేసివి సెలవులకు పాఠశాల మూసివేయబడడానికి పూర్వమే పూర్తవుతుంది. ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను చేర్చుకుంటారు. ఇంటర్వ్యూ, ఏప్రిల్ - మే ప్రాంతములో ఢిల్లీలో జరుగుతుంది ఎన్నిక చేయబడే అభ్యర్థులు స్వంతఖర్చుతోనే ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది

నాటక సంస్థలు, ఈ పాఠశాలలో శిక్షణకై అభ్యర్థులను పంపించవచ్చు. అభ్యర్థులను పంపించే సంస్థలు, ఢిల్లీలో అభ్యర్థులశిక్షణఖర్చులక్రిందఒక్కొక్క అభ్యర్థికి నెలకు రు. 200 ల చొప్పున స్టయిపండు ఇవ్వాలి. నిర్ణీత దరఖాస్తు ఫారములను, కొత్తఢిల్లీ 15 కైలాస కాలనీ 15 - ఎ లో గల పైసంస్థ అసిస్టెంటు డైరెక్టరు వద్ద నుంచి పొందవచ్చును. దరఖాస్తులను ఆయనకు మార్చి 15 వరకు అందజేయాలి. కోర్సు నిబంధనావళి ప్రతులు కూడా ఆయనవద్ద లభిస్తాయి.

— —

ఉపనయనం

మానుకోట, ఫిబ్రవరి 9

మహబూబాబాద్ తాలూకా కాంగ్రెసు కార్యదర్శి మరియు పంచాయతీ సమితి సభ్యుడైన శ్రీ టి. రామారావు యీనెల 5న ఇక్కడ తమ గృహములో తమ కుమారుడు చి॥ నిరంజనరావు ఉపనయనము జరిపారు.

సి. బి. గుప్త ప్రభుత్వం రాజీనామా చేయాలట

యు. పి. విధాన సభలో ప్రతిపక్షాల ప్రసంగాలు

లక్నో, ఫిబ్ర 9

యు పి. విధాన సభలోని ప్రతిపక్షముల నాయకులు నిన్న గవర్నరు ప్రసంగాభినందన తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రసంగిస్తూ మాతనముగా ఏర్పడిన శ్రీ సి. బి. గుప్త ప్రభుత్వం రాజీనామాను కోరారు. ప్రస్తుత ప్రభుత్వం వెనుకటిప్రభుత్వం చూపిన ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం మున్నగు వాటిని నిర్మూలించకపోతే అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవలసి వస్తుందని సోషలిస్టు నాయకుడు హెచ్చరించాడు.

రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తి యిప్పుడు ముఖ్యమంత్రి కావడం ఎంత పెద్ద విపర్యయం అని కమ్యూనిస్టు నాయకుడు జార్ఖండ్ రాయ్ విమర్శించాడు.

— —

జమ్ము రాష్ట్రంలో పంచుల ప్రమాణ స్వీకారం

ఫిబ్రవరి 21న దాదాపు 5000 మందిచే

జమ్ము ఫిబ్రవరి 9

జమ్ము రాష్ట్రంలోని 5 వందల పంచాయతులలోను యిటీవలగా జరిగిన ఎన్నికల్లోఎన్నికయిన 4127మంది పంచులు ఫిబ్రవరి 21న ప్రమాణస్వీకారం చేస్తారు అదేరోజున ప్రభుత్వము నామినేట్ చేసే పంచులు 12 వందల మంది చేతా ప్రమాణం స్వీకరిస్తారు. ఈ నామినేటెడ్ పంచులు పెద్దూళ్లు కులాలు, వెనుకబడిన తరగతులు, మహిళలనుండి ఉంటారు.

సెంట్రల్ రైల్వే

నోటీసు

ఇండియన్ రైల్వే చట్టపు 53 మరియు 54 సెక్షన్ ప్రకారము డెలివరీ చేయనట్టి పార్సిళ్లను హైద్రాబాద్ రైల్వే స్టేషన్‌నందు 26-2-1961 ఆదివారం ఉ॥ 10-0 గం. బహిరంగ వేలములో అమ్మబడును. వేలమునకు సంబంధించిన వస్తువుల రకము, పరిమాణములు సరైనవని చెప్పుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. అయితే వేలమునకుగల వస్తువులు నిలిపివేయుటకు హక్కుగలిగియున్నారు. వేలమునకు గల వస్తువులను వేలమునకు రెండు రోజుల ముందుగా హైద్రాబాద్ పార్సిల్ ఆఫీసునందు పని సమయములలో తనిఖీ చేసుకోవచ్చును.

12-2-61 గొప్ప వేలం అమ్మకం

(1) సోమాజిగూడలో "లాల్ బంగ్లా" ఖాన్‌మంజిల్ అని పిలువబడే ఒక అంతస్తు మరియు రెండంతస్తుల బంగ్లా. అధునాతన సౌకర్యములన్నియు గలది. ఇందులో కొంత భాగమునకు రు. 400/-కిరాయ వచ్చుచున్నది. మిగతా పెద్దభాగంలో గృహయజమాని నివసించుచున్నాడు. రిజిస్ట్రేషన్ సమయమున స్వాధీనము చేయబడును. ఇది ఉ॥ 10-0 గంటలకు తుది వేలంలో అమ్మబడును.

(2) పాతలీబండ మార్కెట్ వద్ద రెండంతస్తుల 8 మళిగలు నెం. 28-6-1018 నుండి 1026 వరకు రు. 20/-కిరాయ వచ్చుచున్నది. మిగతా భాగము ఖాళీగా యున్నది. అది సా॥ 8-0 గం. తుది వేలంలో అమ్మబడును.

వివరములకు సంప్రదించండి:

మహమ్మద్ మహబూబ్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్ అక్టనీర్స్
ప్రొప్రయిటర్, మదీనా ఆక్షన్ హాల్.

ప్రకటన

హైదరాబాదు సిటీసివిల్ కోర్టు III అసిస్టెంటు జడ్జిగారికోర్టులో

E. P No. 129/1960

వాది: పి వెంకట నరసింహ.

ప్రతివాది: బండారిలక్ష్మమ్మ వగైరా

పై దావాలో ప్రతివాదులు అనసూయ బాయి నరసింహ అలవాల మరియు నిరంజన్ బాయి నరసింగరావు సాకిన్ శేఖర్ పీధ సికింద్రాబాద్ గారలు పై కోర్టు వారి యెదుట ది 26-2-1961 పగలు 11 గంటలకు హాజరు కావలయును. లేనియెడల దావా ప్రతివాదుల పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు

రామకృష్ణారావు నింబాల్కర్
వాదితరపు అడ్వొకేట్.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు ఫిబ్రవరి 8

ప్రారంభం	32-21
ముగింపు	32-28

కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్

పాండిచేరి

పాండిచేరి కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టర్ స్వాధీనములో వున్నట్టి దిగువ నుదాహరించబడిన జప్తుచేయబడి పరిత్యాగమై వున్నట్టి గుడ్స్‌ను కొనుటకు సిద్ధులు చెందర్లు కోరబడుచున్నవి. పేరాలలో పేర్కొనబడిన సరుకు ప్రతి పూర్తిలాట్‌కు విడివిడిగా చెందర్లను కలెక్టర్ కస్టమ్స్ హౌస్ పాండిచేరి (శ్రీ ఎ బి.లాబూ ఎం ఎ. (క్యాంటల్) మరియు కవరు పైన (వస్తువులపేరు పేర్కొనుచు చెందర్లుఅని వ్రాసి) వారికి పేరుతో అడ్రస్సువ్రాసి పంపించవలెను. అన్ని వస్తువులకు చెందర్లు పంపించుటకు ఆఖరితేది; 28-2-1961 మధ్యాహ్నం 3-0 గం. చెందర్లు 24-2 1961 ఉ. 10-0 గం. పాండిచేరి కస్టమ్స్ హౌస్‌నందు తెరువబడును. ఏకారణ ముచూపక అందియున్న అన్ని చెందర్లు లేక ఏ చెందరయిన నిరాకరించుటకు పాండిచేరికస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టర్ హక్కు గలిగియున్నారు. చెందరు వెంట, చెందరు విలువ మొత్తములో 10 శాతమునకు తక్కువగాని డిపాజిట్ రసీదు జత పరుచవలెను. డిపాజిట్లు పాండిచేరిలోని కస్టమ్స్ హౌస్ ట్రెజరీలో నగదులో చెల్లించవలెను లేక పాండిచేరిలోని కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజు కలెక్టర్ పేర మామూలు బ్యాంకులలో ఏ బ్యాంకుపేరైన బ్యాంకు డ్రాఫ్టు చెల్లి చవచ్చును. అంగీకరించబడిన చెందరువారుచే వస్తువులు వినయముగా పేర్కొనవలెడల డిపాజిట్ పైకము స్వాధీనము చేసుకోబడును. చెందరు కలెక్టర్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్, పాండిచేరివారిచే అంగీకరించబడిన తరువాత 20రోజుల లోపు పూర్తిపైకము చెల్లించవలెను చెందర్లు అంగీకరించని పక్షమున డిపాజిట్ పైకము వాపసుయివ్వబడును. చెందరుదార్లు లాట్లను సరిగా తనిఖీ చేసుకొన్నను లేకపోయినను వారు కొనేలాట్లను వారి యిష్టపూర్తిగా అమ్మబడును. అమ్మినతరువాత వస్తువులయొక్క రకము, నాణ్యత, సైజు కొలతసంఖ్య, తూనికలు, చెడిపోవుట మున్నగు ఆక్షేపణలు అంగీకరించబడవు. తూనిక లేక సంఖ్యప్రకారము అమ్మబడిన వస్తువులను కొంతభాగము లేక పూర్తిగా అమ్మబడిన వస్తువులను కొనుగోలుదారు డెలివరీ తీసుకొని యెడల డెలివరీ తీసుకోనట్టి మొత్తం విలువభాగముతప్ప మిగతావస్తువుపై ఆక్షేపణలు చెల్లనేవు మరియు చెందరుదార్లు ఎట్టి నష్టపరిహారము, చెడిపోవుట, నష్టపోవుట, లాభము మున్నగువాటికి హక్కులేదు అమ్మకమునకుగల వస్తువులను కస్టమ్స్ హౌస్‌నందు 1961 ఫిబ్రవరి 16, 17 తేదీలు ఉ. 8 నుండి 12-0, సా॥ 2-30 నుండి 5-0 గం. మరియు 18 తేదీన ఉ. 8-0 నుండి 12-0 గం వరకు తనిఖీ చేసుకోవచ్చును.

కొనుగోలుదారు స్థానికప్రభుత్వపు పన్నులు చెల్లించవలెను. కొనబడిన వస్తువుల డెలివరీ కస్టమ్స్-కస్టమ్స్‌హౌస్ పాండిచేరి ప్రకారము వుండును. రవాణాఏర్పాట్లు కొనుగోలుదారు స్వయముగా చేసుకోవలెను రవాణాకు ఏవిధమైన సౌకర్యము సహాయము ఈశాఖను కోరుటకు హక్కులేదు.

వస్తువులవివరము

(1) 2300 పౌన్లు రిఫైన్డ్ క్యాంఫర్ పౌండర్ జపాన్‌లో తయారి 40 కేసులలో (టిన్ ప్యాకింగ్)

(2) 2100 పౌన్‌ల రిఫైన్డ్ క్యాంఫర్ పౌండర్, జపాన్‌లో తయారి 42 కేసులలో (లోపలివైపు ప్యాకింగ్ ప్లాస్టిక్ సంచులలో వుండును).

(3) 2100, పౌన్లు రిఫైన్డ్ క్యాంఫర్ పౌండర్ జపానులోతయారి 41 కేసులలో (లోపలివైపు ప్యాకింగ్ ప్లాస్టిక్ సంచులలో వుండును)

(4) సింథెటిక్ స్టోన్స్ అంచనాతూనిక తులములు

	రు.	అ.	పై.
నీలము	2	3	6
ఎరుపు	25	2	0
తెలుపు	8	5	6
గ్రౌండ్ బ్లూ	4	4	6
బ్లీచ్ బ్లూ, పసుపు, ఎరుపు	12	10	0
రౌండు నల్లరాళ్ళు	0	6	0
ఒపల్ స్టోన్స్	35	1	0
మొత్తము	88	0	6

DA-478(5)/60